

# పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

## -జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
మన ఊరు మనబడి,డబుల్ బెడ్ రూమ్ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.మంగళవారం కలెక్టర్‌రేట్‌లోని సమావేశ మందిరంలో పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న వివిధ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మన ఊరు మనబడి కింద మొదటి విడతలో 30లక్షల లోపు చేపట్టే పనులను అదేవిధంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలను మార్చి 31లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులను కూడా నిర్ణీత సమయంలోనే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను అంకితభావంతో పనిచేసి ప్రజలకు అందేలా చూడాలని ఆయన తెలిపా రు.స్థానిక ప్రజాప్రతినిధులు సహకారంతో,శాఖల సమన్వయంతో సమస్యలను పరిష్కరి స్తూ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.అధికారులు సరైన విధంగా నిబద్ధతో పని చేసినట్లైతే జిల్లా యంత్రాంగం పూర్తి సహకారాన్ని అందిస్తుందని కలెక్టర్ తెలిపారు.

**సివిల్ పనులను మూడున్నర నెలలలోపు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్**
కాంట్రాక్టర్స్ నుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా ప్రభుత్వం చేపట్టిన పనులన్నీ వందశాతం పూర్తి అయ్యేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.పనులు చేపట్టేందుకు ఇప్పుడున్న సమయం అనుకూలంగా ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని మే నెలాఖరులోపు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.ప్రణాళిక బద్ధంగా,సమన్వయంతో కాలానుగుణంగా పనులు చేయాలని కలెక్టర్ సూచించారు.వివిధ దశల్లో ఉన్న రోడ్లు,భవనాల నిర్మాణాల పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు.మండల స్థాయి అధికారులు కూడా ఎప్పటికప్పుడు పనుల పురోగతి సమాచారాన్ని అందించేలా చూడాలని ఆయన తెలిపారు.ఈ సమీక్షా సమావేశంలో ఆర్అండ్‌బి ఇఇ లాల్‌సింగ్, పంచాయ తీరాజ్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి,డిఆర్‌డిఓ కృష్ణన్,డిఎంహెచ్ఓ పాల్వాన్ కుమార్,ఇంజనీరింగ్ విభాగాల డీఈలు,ఏఇలు పాల్గొన్నారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# వేసవిలో తాగునీటి ఎద్దడి రావొద్దు

## -అధికారులకు సునీతారెడ్డి ఆదేశం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** వేసవి కాలం వస్తునందున జిల్లాలో ఎక్కడ తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులకు జడ్పిచైర్‌పర్సన్ సునీతారెడ్డి సూచించారు.మంగళవారం జడ్పి కార్యాలయంలో పీఆర్,ఆర్డబ్ల్యూఎస్,విద్యంపై ఆయా శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ప్రభుత్వం శాశ్వత తాగునీటి ఎద్దడి నివారణ కోసం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి నల్లాల ద్వారా సురక్ష తాగునీటిని అందిస్తుందని అన్నారు.ఈ భగీరథలో ఎక్కడైనా అనివార్య కారణాల వలన తాగునీటి బంద్ అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు.అలాగే పశువులకు తాగునీటి కోసం నీటితో తొట్టెలు ఎప్పుడు నింపి ఉంచాలని సూచించారు.అలాగే జడ్పినిధులతో జిల్లాలో జరుగుతునన అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని,నిర్ణీత గడువులో పనులు పూర్తి కావాలని ఆదేశించారు.గ్రామీణ ప్రజలకు పిహెచ్ సీలల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని డిఎంహెచ్ఓకు సూచించారు.అన్ని ఆస్పత్రుల్లో స్నేక్ బైట్,డాగ్,బైట్ ఇంజక్షన్‌లు అందుబాటులో పెట్టాలని అన్నారు.ప్రతి పిహెచ్‌సిలో ప్రసవాలు జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిసీఈఓ జానకీ రెడ్డి,డిప్యూటీ సీఈఓ సుభాషిణి,అధికారులు శ్రీనివాస్ రెడ్డి,బాబు శ్రీనివాస్,తదితరులు ఉన్నారు.

# టిపిసిసి అధ్యక్షుడి ఆదేశాలు బేఖాతారు

## - తక్షణమే జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డిని మార్చలంటున్న కాంగ్రెస్ నాయకులు

**రంగారెడ్డిజిల్లా ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త) :**
వరంగల్‌లో రేవంత్‌రెడ్డి పాదయాత్రలో కొనసాగుతున్న సమయంలో యూత్ కాంగ్రెస్ నాయకుడు ఎన్ఎస్‌యూఐ విభాగానికి చెందిన కార్యకర్త పవన్‌పై బీఆర్ఎస్ నాయకులు మూకుమడి దాడికి నిరసనగా తెలంగాణ వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో మున్సిపాలిటీల్లో నిరసనలు ఆందోళనలు కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపును రంగారెడ్డి జిల్లాలో రెండుమూడు చోట్ల తప్ప అన్ని మండల కేంద్రాల్లో, మున్సిపాలిటీల్లో రేవంత్‌రెడ్డి ఆదేశాలను బేఖాతారు చేసిన యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు. గతంలో కూడా రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ధర్నాలు, ఆందోళనకు, ర్యాలీలను కూడా తూతూ మంత్రంగా నిర్వహించడం కాంగ్రెస్ నాయకులకు అలవాటుగా మారింది. తెలంగాణ పీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు జిల్లాల్లో మండలాల వారిగా మున్సిపాలిటీల వారిగా పార్టీ ఆదేశాలను అమలు చేస్తున్నారా... లేదా అనే విషయం పై రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించకపోవడంతో రంగారెడ్డిజిల్లాలోని 8 నియోజకవర్గాలు, ఇబ్రహీంపట్నం, ఎల్‌బీ నగర్, మహేశ్వరం, కల్వకుర్తి,



షాద్‌నగర్, రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, చేవేళ్లలలోని అన్ని మండలాలు, మున్సిపాలిటీల్లో కూడా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు పార్టీ కార్యక్రమాలు నిర్వహించకుండా కేవలం పదవులు తీసుకొని గాంధీభవన్‌కు, జిల్లాల్లో కొన్ని ప్రాంతాలకు పరిమితమవుతూ పార్టీ ఆదేశాలను గాలికి వదిలివేయడం వల్లనే ఇలాంటి దుస్థితి ఏర్పాడిందని క్రింది స్థాయి నాయకులు పేర్కొంటున్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, కేవలం గాంధీ భవన్‌కు, మహేశ్వరం నియోజకవర్గానికే పరిమితం అవుతూ మిగితా నియోజకవర్గాలను, పార్టీ అనుబంధ సంస్థలను ఎప్పటికప్పుడు పర్యావేక్షించడంలో ఘోరంగా విఫలమయ్యారనే విమర్శలు సహితం వ్యక్తమవుతున్నాయి. చల్లా నర్సింహారెడ్డి కేవలం నమమాత్రంగానే జిల్లా పదవిని కొనసాగిస్తూ పార్టీకి తీవ్ర నష్టం కలిగిస్తున్నట్లు అనేక సార్లు బహిర్గతమవుతున్నాట్లు పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. చల్లా నర్సింహారెడ్డిని ఇలానే కొనసాగిస్తే రేవంత్‌రెడ్డి ఆదేశాలు తుంగల్లో తొక్కినట్లేనని జిల్లా కాంగ్రెస్‌పార్టీలో వినిపిస్తున్నాయి. ఇకనైనా జిల్లా కాంగ్రెస్ పార్టీలో మార్పులు చేపట్టకపోతే కాంగ్రెస్ పార్టీ మనుగడ ప్రశ్నర్థకమయ్యే అవకాశం ఉందని పలువురు నాయకులు అంటున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా నాయకులు కోరుతున్నారు.

# ముగిసిన కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు



కీసరగుట్ట యాగశాలలో పూర్ణాహుతి పూజలు చేస్తున్న ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ,వేద పండితులు

**కీసర, ఫిబ్రవరి21,ప్రభాతవార్త:**
తెలంగాణాలోను సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారంతో ముగిసాయి.ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభమైన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పూర్ణాహుతితో ముగిసాయి,బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు కావడంతో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకం,సామూహిక అభిషేకాలు (కళ్యాణ మండపంలో) రుద్రస్వాహకార హోమం, క్షేత్రదిగ్బలి,పూర్ణాహుతి,వేద ఆశీర్వచనంతో బ్రహ్మోత్సవాలు ముగిసాయి.భక్తులు శ్రీ రామలింగేశ్వరుడిని దర్శించుకుని ఆలయ రాజగోపురం ముందు ఉన్న శివలింగాలకు అభిషేకాలు,పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ,ఈఓ సుధాకర్‌రెడ్డి,వేద పండితులు గణపతిశర్మ,బలరాంశర్మ,ఆలయ ఫౌండర్ ట్రస్టీలు తటాకం నారాయణశర్మ,నాగలింగం శర్మ,ఉమాపతి శర్మ, వెంకటేష్‌శర్మ,శ్రీనివాస్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.



కీసరగుట్టలో క్షేత్రదిగ్బలి చేస్తున్న వేద పండితులు

# రాజకీయ లబ్ధి కోసం మనుషులను చంపుతారా .!

**- మురళీకృష్ణగౌడ్ ఇంటిపై దాడి అప్రజాస్వామికం - ఆయనకు, ఆయన కుటుంబసభ్యులకు రక్షణ కల్పించాలి**
**- డ్రైవర్ బాలుది ముమ్మాటికి హత్యే .! - ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి పతనం ప్రారంభం- మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ధ్వజం**

**తాండూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**
రాజకీయ లబ్ది కోసం మనుషులను చంపుతారా అంటూ చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం అర్ధరాత్రి బీజేపీ నాయకులు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్ ఇంటిపై టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే వర్గానికి చెందిన పలువురు యువకులు దాడికి పాల్పడ్డారు. ఇంటి తులుపులను బద్దలు కొట్టి ఇంట్లోకి చొరబడి ఫర్నిచర్‌ను, వాహనాలను ధ్వంసం చేస్తూ భీభత్సం సృష్టించారు. విషయం తెలుసుకున్న చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు సదానందరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, వివిద జిల్లా నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తదితరులు మంగళవారం బీజేపీ నాయకులు మురళీకృష్ణగౌడ్ నివాసానికి చేరుకొని పరామర్శించారు. జరిగిన సంఘటనపై ఆరాతీశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. శివస్వాముల ఘటనలో అక్రమంగా జైలుకు వెళ్లి బేయిల్‌పై వచ్చిన మురళీకృష్ణగౌడ్ నివాసంపై దాడి అప్రజాస్వామికమన్నారు. రాజకీయ ఎదుగుదలను ఓర్వలకే ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి , ఆయన అనుచరులతో దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. దిగజారుడు రాజకీయాలు రోహిత్‌రెడ్డికే చెల్లుతాయని అన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి చీకటి దందాలు, అక్రమ వ్యాపారాలు మురళీగౌడ్‌కు తెలుసని, అందుకే ఆయనను చంపాలని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మురళీకృష్ణ ఇంటిపై దాడికి యత్నించడం ముమ్మాటికి హత్యాయత్నమేనని అన్నారు. ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తాండూరులో హత్యా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్యేగా తాండూరులో ఆయన పతనం ప్రారంభమైందని అన్నారు. పోలీసుల ముందే దాడులకు పాల్పడం దారుణమని అన్నారు. దాడులకు పాల్పడిన వారికి ఖచ్చితంగా శిక్షపడేలా చేస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే మురళీకృష్ణగౌడ్‌తో పాటు ఆయన కుటుంబసభ్యులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా మురళీకృష్ణగౌడ్ డ్రైవర్ బాలుది ముమ్మాటికి హత్యేనని ఆరోపించారు. పోలీసులు ప్రమాదంగా చిత్రీకరించి తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు కరణం ప్రహ్లాద్‌రావు, రాఘవరెడ్డి, పాండురంగారెడ్డి, వెంకటయ్య, భంటారం భద్రేశ్వర్, సుదర్శన్‌గౌడ్, రజనీకాంత్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహు శ్రీలత, అంతారం లలిత తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీ కొండా

## కోరం లేక మండల సర్వసభ్య సమావేశం వాయిదా

### ...ఎంపిపి టి.అనురాధరమేష్

**పెద్దేముల్, పిబ్రవరి 21, ప్రభాతవార్త:** కోరం లేక మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు యంపిపి టి. అనురాధరమేష్ అన్నారు. మంగళవారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వ సభ్య సమావేశానికి 13 యంపిటిసిలకు గాను రుక్మాపూర్ యంపిటిసి (యంపిపి) టి,అనురాధరమేష్, మండల యంపిటిసిల ఫోరం అధ్యక్షుడు ధన్‌సింగ్( అడ్కిచెర్ల యంపిటిసి), తట్టెపల్లి యంపిటిసి శంకర్‌లు మాత్రమే హాజరయ్యారు. మొత్తము 13 మంది యంపిటిసిలలో మూడోవంతు హాజరు కాకపోవడంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు యంపి పి అనురాధ తెలిపారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మప్ప, కోటపల్లి మార్కెట్ కమిటి చైర్మెన్ ఉప్పరి మహేందర్, ఆర్ఐ రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి టి.అనురాధ

# రైతు వేదికలో అవగాహన సదస్సు

**-మన విత్తనాలు-మన పంట, మన ఆరోగ్యం**
**-ప్రకృతి వ్యవసాయంపై టిడిఎఫ్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన**
**-పాల్గొన్న జిల్లా వ్యవసాయ అధికారి మేరిరేఖ,ఎంపిపి హారికమురళీగౌడ్**



మూడుచింతలపల్లి రైతువేదికలో జరిగిన రైతు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి మేరిరేఖ ,పాల్గొన్న ఎంపిపి వి.హారికమురళీగౌడ్, సర్పంచు జామ్ రవి, మాజీ చైర్మన్ వంగ పెంటారెడ్డి, తదితరులు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**
మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో మన విత్తనాలు-మన పంట, మన ఆరోగ్యం-ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహణ సదస్సు జరిగింది. మంగళవారం మూడుచింతలపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ డవలప్‌మెంట్ ఫోరమ్ (టిడిఎఫ్) జై కిసాన్ యూఎస్ఏ చైర్మన్ సదానందరెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవగాహణ సదస్సు జరిగింది. ఈ సందర్భంగ జిల్లా వ్యవసాయ అధికారి మేరిరేఖ మాట్లాడుతూ రసాయన రహిత వ్యవసాయ పద్ధతులపై రైతులు ఆసక్తిని చూపాలన్నారు. అధిక మోతాదులో రసాయనాలు వాడటం వల్ల మిత్ర పురుగులు చనిపోతున్నాయని అన్నారు. దీనికి సంబంధించి రైతులకు పలు సూచనలు, సలహాలు ఆమె ఇచ్చారు. టిడిఎఫ్ జై కిసాన్ యూఎస్ఏ చైర్మన్ సదానందరెడ్డి మాట్లాడుతూ భావితరాలకు ఆరోగ్యమైన ఆహారాన్ని అందించటమే ప్రకృతి వ్యవసాయ ఉద్దేశ్యమని అన్నారు. రైతులకు అవగాహన కల్పించటానికి మన విత్తనాలు, మన పంట, మన ఆరోగ్యం, ప్రకృతి వ్యవసాయంపై సదస్సును ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. భూమి నీరు అక్షితమై మనిషి ఆరోగ్యంపై ప్రభావితం చూపుతుందన్నారు. ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయంపై వైపున మారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. మానవ ఆరోగ్యం, భూమి, నీరు కలుషితాన్ని అరికట్టి భావితరాలకు ప్రకృతిని కాపాడటానికి రైతులకు అవగాహన కల్పించటానికి సదస్సును ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో 25గ్రామాలను ఎంపిక చేసి ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు దేశీవిత్తనాలు అందజేయటంతో పాటు భూపరీక్షా యంత్రాలు కూడ సమకూరుస్తున్నట్లు తెలిపారు. గ్రామానికి ఇద్దరు లేదా ముగ్గరు రైతులను ప్రకృతి వ్యవసాయంపై ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. మూడుచింతలపల్లి మండల ఎంపిపి వి.హారికమురళీగౌడ్ పేర్కొంటూ టిడిఎఫ్ ఏర్పాటు చేసిన సదస్సును శిక్షణను అవగాహన పొంది రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసే ఉద్దెమర్రికి చెందిన ప్రసాద్‌రెడ్డి తాను వ్యవసాయక్షేత్రంలో చేసే పద్దతులను రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, మాజీ చైర్మన్ వంగ పెంటారెడ్డి, మేడ్చల్ ఏడిఏ వెంకట్‌రాంరెడ్డి, గ్రామ సర్పంచు జామ్ రవి, పలు గ్రామాల సర్పంచులు హరిమోహన్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, సింగం అంజనేయులు, రాంచందర్, రైతుబంధు మండల అధ్యక్షురాలు శ్యామల, సొసైటీ డైరక్టర్లు జిలుకర విష్ణు, టిడిఎఫ్ ముఖ్య కార్యదర్శి మట్ట రాజేశ్వర్‌రెడ్డి, ఉపసర్పంచు వెంకట్‌రమణరెడ్డి, మండల ఏఓ కృష్ణవేణి, ఏఈఓ జ్యోతి, నాయకులు మురళీగౌడ్, బుద్ధి అంజనేయులు పలువురు రైతులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ విఫలం

## - బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త) :**
షాద్‌నగర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడంలో బీఆర్ఎస్ పార్టీ పూర్తిగా వైఫల్యం చెందిందని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక బీజేపీ పార్టీ కార్యాయలంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి చేతుల మీదుగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఛార్జ్‌షీట్ రూపంలో బీజేపీ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంపై ప్రభుత్వం అలసత్వం చేస్తూ, లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ నిర్మాణంపై నిర్లక్ష్యం చేసిందని అన్నారు. విద్యారంగంపై సహితం నిర్లక్ష్యం వహించిందన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే హామీలు అమలు కాలేదన్నారు. అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇండ్లు అందించలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇంఛార్జి శ్రీవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు అందెబాబయ్య, యువ నాయకుడు మిథున్‌రెడ్డి, దేపల్లి ఆశోక్‌గౌడ్, కృష్ణారెడ్డి, వెంకటేష్‌గుప్త, లక్ష్మీకాంత్‌రెడ్డి, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాల హామీల ఛార్జ్‌షీట్‌ను విడుదల చేస్తున్న బీజేపీ నాయకులు.

# బిఆర్ఎస్ పార్టీ ప్రజలను నట్టేటా ముంచుతుంది

**- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్**
**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ఒక్కటే**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త) :** ప్రతి ఎన్నికల ముందు బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజలకు కళ్లబొల్లి మాటలు చెప్పి ఓట్లను దండుకొని ప్రజలను నట్టేటా ముంచుతారని, ఇకనైనా వచ్చే ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మొద్దని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ప్రజలకు సూచించారు. కాంగ్రెస్ అధినాయకుడు రాహుల్‌గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్రను ఆదర్శంగా తీసుకొని టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి హాత్ సే హాత్ జోడో యాత్ర ప్రారంభించారని, ఆయన పిలుపు మేరకు గ్రామగ్రామానా హాత్ సే హాత్ జోడో పాదయాత్ర చేపట్టి ప్రజల కష్టాలు తెలుసుకుంటున్నామని ఆయన తెలిపారు. మంగళవారం ఫరూఖ్‌నగర్ మండలంలోని భీమారం, కంసాన్‌పల్లి గ్రామాలతో పాటు అనుబంధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆశన్నగౌడ్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ జోడో యాత్ర చేపట్టారు. యాత్రలో పాల్గొన్న వీర్లపల్లి శంకర్‌కు గ్రామ గ్రామన మహిళలు ఘన స్వాగతం పలికారు. కంసాన్‌పల్లిలో స్థానిక యూత్ కాంగ్రెస్ నాయకుడు మునవార్ ఆధ్వర్యంలో మహిళలతో ఘనంగా స్వాగతం పలికల టపాసులు కాల్చి గంగిరెద్దుతో స్వాగతం పలికారు. అనంతరం వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ నాయకులు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి, కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏం చేస్తుందో వివరిస్తూ కరపత్రాలను అందించారు. ప్రతి గ్రామంలో స్థానికంగా ఉన్న మహిళలు, వృద్దులు తమ సమస్యలను వీర్లపల్లి శంకర్‌కు వివరించారు. అనంతరం కంసాన్‌పల్లి గ్రామం మధ్యలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ.... అధికార బీఆర్ఎస్ పార్టీ వారి హామీలతో ప్రజలను నట్టేటా ముంచి పబ్బం గడుపుకుంటున్నారని ఆయన మండి పడ్డారు. ఏ గ్రామంలో కూడా ఇప్పటి వరకు పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వలేకపోయిందని, వృద్దులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు పింఛన్లు సహితం సరిగ్గా ఇవ్వలేకపోయిందని,



కంసాన్‌పల్లిలో మాట్లాడుతున్న వీర్లపల్లి శంకర్.

అదేవిధంగా ఇప్పటి వరకు ఒక్క నూతన రేషన్ కార్డు మంజూరు చేయకపోవడం సిగ్గు చేటని ఆయన మండి పడ్డారు. గ్రామాల్లోకి వెళితే ప్రజలు బీఆర్ఎస్ పార్టీ నాయకులపై దుమ్మెత్తిపోస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. బూటకం హామీలు ఇచ్చి ఓట్లను దండుకోని కుటుంబ పాలన చేస్తారే తప్ప ప్రజల కష్టాలను పట్టించుకోరాని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సహితం నిత్యవసర ధరలను ఆకాశానికి తీసుకెళ్లి పేద ప్రజలను అధ:పాతాళానికి తీసుకెళుతున్నాయని ఆయన ఆరోపించారు. నేడు సామాన్య పేదవాడు పూట గడపటానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని మళ్లీ ప్రజల కష్టాలు తీర్చబోతున్నామని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు 2 లక్షల రూణమాఫి చేస్తామని, అదేవిధంగా ఆరోగ్యశ్రీ కి, ఇండ్లు లేని వారికి 5లక్షల వరకు మంజూరు చేస్తామని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో సిలిండర్ ధరను రూ.500లకే అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మహిళ నాయకురాలు నాగలక్ష్మీ, అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కిసాన్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళ సంఘం నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వ్యభిచార గృహంపై దాడి

## -రిమాండ్‌కు ఐదుగురు నిందితులు



**కొత్తూరు ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** కొత్తూరు పురపాలిక కేంద్రంలోని పెంజర్ల బైపాస్ రోడ్డు పక్కన గల వింటేజ్ క్లాసికా వెంచర్లో గల ప్లాట్ నంబర్ 61 నంబరు గల ఇంటిలో వ్యభిచారం నిర్వహిస్తున్నారని పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు ఆ ఇంటిపై దాడి జరిపారు.ఈ దాడిలో మూడు కార్లు,9 సెల్ ఫోన్లు ,16 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకోవడంతో పాటు ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్‌కి తరలించినట్లు కొత్తూరు పోలీసులు తెలిపారు.అదుపులోకి తీసుకున్న ఐదుగురు వ్యక్తలలో ఒకరు పశ్చిమబెంగాల్‌కు చెందిన మహిళ కాగా మిగతా నలుగురు పురుషులు శ్రీకాంత్,నాగరాజు,రవి,నవీన్,పాత్లావత్ రాజులు సమీప ప్రాంతంలోని మహేశ్వరం మండలంలోని గ్రామాలకు చెందిన వ్యక్తులుగా పోలీసులు తెలిపారు.అయితే వ్యభిచారం నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు దాడి జరిపి వ్యక్తులను అరెస్టు చేసిన గృహం సమీపంలోని నల్లచెరువు తండాకు చెందిన సర్పంచ్ కుటుంబ సభ్యులకు చెందినది కావడంతో ఈ మొత్తం వ్యవహారంలో మహిళా సర్పంచ్ భర్త మోహన్ నాయక్ పాత్రపై కూడా పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి.అయితే ఈ మొత్తం వ్యవహారానికి చెందిన పూర్తి నిజానిజాలు ఇంకా నిగ్గు తేలవలసి ఉంది.

## ఎల్లంపేట గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభం



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్, తదితరులు

**మేడ్చల్ ఫిబ్రవరి21,ప్రభాతవార్త :**
గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యమని సర్పంచ్ మేకల వెన్నల రామకృష్ణుడు పేర్కొన్నారు.మంగళవారం మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో పలు అభివృద్ధి పనులకు సర్పంచ్ మేకల వెన్నల రామకృష్ణుడు ఎంపిటిసి కుమార్ యాదవ్,ఉప సర్పంచ్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... నిర్మాణ పనులల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మనుగొండ రాజు,నీరుగంటి రమేష్ యాదవ్, సాగిరాజు,రామకృష్ణ,కో ఆప్షన్ సభ్యులు వడ్లనాగా గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



సంస్కృతి టౌన్‌షిప్ 12 వ వార్డులో కంటివెలుగు వైద్య శిబిరప్రారంభోత్స వంలో పాల్గొన్న చైర్మన్ కొండల్‌రెడ్డితో పాటు కౌన్సిలర్ హరిప్రసాద్‌రావు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
అంధత్వ నివారణకుగాను కంటి బాధితులు కంటి వెలుగు కార్యక్రమం లో పాల్గొని వైద్యపరీక్షలు చేయించుకోవాలని మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని సంస్కృతి టౌన్షిప్ కాలనీ 12వ వార్డులో మంగళవారం కంటి వెలుగు ఉచిత వైద్య శిబిరాన్ని చైర్మన్ బి. కొండల్ రెడ్డి స్థానిక కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావుతో కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కంటి వెలుగును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక మున్సిపల్ కౌన్సిలర్, టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిప్రసాద్‌రావు అధ్యక్ష తన జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కో ఆప్షన్ సభ్యుడు దాసరి శంకర్, సంస్కృతి టౌన్‌షిప్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు ప్రతిభ, కొండయ్య, ప్రగతి, జోగయ్య, మంజుల కంటి వైద్యనిపుణులు శ్రీనివాస్, ఉమా మహేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పలు గ్రామాల్లో మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత



మృతి చెందిన కుటుంబ సభ్యులకు మంత్రి మల్లారెడ్డి అందజేసిన నగదును పంపిణీ చేస్తున్న గ్రామ ఉప సర్పంచ్ చింతకింది బాలమణి తదితరులు

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల మరణించిన పలు కుటుంబ సభ్యులకు స్థానిక మంత్రి మల్లారెడ్డి తరఫున ఐదేసి వేల రూపాయల చొప్పున స్థానిక ప్రజాప్రతినిధులు మంగళవారం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ మండలంలోని అంకుశాపూర్‌లో ఇటీవల మృతి చెందిన ఎండీ. ఇక్బాల్, బ్యాగరి మంజుల, ఊసిగల్ల కుమార్‌ల కుటుంబ సభ్యులకు మంత్రి అందజేసిన ఐదు వేల రూపాయల నగదును గ్రామ ఉప సర్పంచ్ చింతకింది బాలమణి చేతుల మీదుగా పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ఉపా ధ్యక్షుడు చింతకింది వేణుగోపాల్, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల గోపాల్‌రెడ్డి, నాయకులు కె. మహిపాల్, ఎండీ. హర్షత్, గంగీ సంజీవ, చింతకింది బాబు తదితరులున్నారు. మండలంలోని కొర్రెముల గ్రామంలో మృతి చెందిన బిజిలీ అశోక్ చావు ఖర్చుల నిమిత్తం పది వేల రూపాయలను గ్రామ సర్పంచ్ ఓరుగంటి వెంకటేష్ గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఇదే గ్రామంలో ఇటీవల మృతి చెందిన ఉడుగుల యాదమ్మ కుటుంబ సభ్యులకు మంత్రి మల్లారెడ్డి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. మంత్రి అందజేసిన నగదును మృతుడి కుటుంబ సభ్యులకు సర్పంచ్ అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, నాయకులు ఉడుగుల సత్యనారాయణ, బొడ్డు నాగార్జున తదితరులు పాల్గొన్నారు. మండలంలోని అవుశాపూర్ గ్రామంలో ఇటీవల కాలంలో మృతి చెందిన ఐదుగురి మృతుల కుటుంబాలకు మంత్రి మల్లారెడ్డి ఐదేసి వేల రూపాయల చొప్పున అందజేయగా స్థానిక నాయకులు మంగళవారం పంపిణీ చేసినట్లు మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి తెలిపారు. గ్రామంలో ఇటీవల మచ్చ మహేశ్, కందుల సుదర్శన్, దేవరాయ కృష్ణ, కె. అచ్చయ్య, సయ్యద్ బెజానీ మృతి చెందినట్లు తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులకు మంత్రి మల్లారె డ్డి ఐదేసి వేల రూపాయల చొప్పున అందజేయగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు దొంకెని బిక్షపతి గౌడ్, ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కవాడి కుశలవరెడ్డి, నాయకులు గుర్రం వినయ్ రెడ్డి, నాగరాజు, శ్యామ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పేలుళ్ల కంపెనీని మూసివేయాలి

**కడ్తాల్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని అన్మాస్‌పల్లి గ్రామ సమీపంలోని ఎక్స్‌ప్లో ఫ్యాబ్ మెటల్ పేలుళ్ల కంపెనీని మూసివేయాలని, అన్మాస్‌పల్లి గ్రామస్తులు, పలువురు నాయకులు తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికా రులకు తెలిపారు. గత ఆరునెలలుగా పేలుళ్ల కంపెనీ మూసివేతకై అన్మాస్‌పల్లి గ్రామస్తులు పోరాటం చేస్తున్న నేపథ్యంలో మంగళవారం తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు నిర్వహించిన జూమ్ మీటింగ్‌లో, అన్మాస్‌పల్లికి చెందిన కంబాల పరమేశ్, జడ్పీటిసి దశరథ్‌నాయక్‌తో పాటు, గ్రామస్తులు పాల్గొన్నారు. జూమ్ మీటింగ్ లో హైదరాబాద్, చెన్నై, కలకత్తా, ముంబై, న్యూఢిల్లీ, బెంగళూరు లకు చెందిన పొల్యూషన్ కంట్రోల్ బోర్డు టాస్క్‌ఫోర్స్ అధికారులు పాల్గొని, కంపెనీ వల్ల జరుగుతున్న నష్టాలు, కంపనీ మూసివేతకై వచ్చిన ఫిర్యాదులపై గ్రామస్తులతో చర్చించారు. పూర్తి వివరాలు తెలు సుకుని చర్చించి నిర్ణయం తీసుకుంటామని గ్రామస్తులకు తెలిపారు. కంపనీ మూసివేతకై స్పష్టమైన హామీ ఇవ్వాలని గ్రామస్తులు అధికారులను కోరారు. కార్యక్రమంలో నాయకులు రాఘవేందర్, శ్రీను, కృష్ణయ్య, గిరి, మహేష్, దేవ్లా, శ్రీనునాయక్, కుమార్‌గౌడ్, రామకృష్ణ, నరేందర్, నర్సింహ, సురేష్, మల్లేష్ ఉన్నారు.



కడ్తాల్ జూమ్ సమావేశంలో పాల్గొన్న అన్మాస్‌పల్లి గ్రామస్తులు

# కేశవరంలో మండల కాంగ్రెస్ సమావేశం

**-పాల్గొన్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి**
**-హాథ్ సే హాథ్ జోడో యాత్ర నిర్వాహణపై సమీక్ష**
**-పార్టీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ**

**శామీర్‌పేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**
మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం కేశవరంలో జరిగింది. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం సూపర్ సంగీత్ పంక్షన్‌హాల్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్ అధ్యక్షతన జరిగింది. దీనిలో ముందుగా కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను సభ్యత్వ నమోదు ఎన్‌రోలర్స్‌కు టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి పాల్గొని అందజేశారు. ఈ సందర్భంగ హరివర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని ఉధృతంగ నిర్వహించటం జరిగిందన్నారు. మూడుచింతలపల్లి మండలంలోనూ నాయకుల సహకారంతో సభ్యత్వ నమోదు గణనీయంగ జరిగిందన్నారు. టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సూచనల మేరకు ఎన్‌రోలర్స్ ఇంటింటా పర్యటించి సభ్యత్వ నమోదు చేశామని, వారి ఇంటికి వెళ్లి కార్డులను అందజేయాలని పార్టీ నాయకులకు సూచించారు. నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగుతుందని, గడపగడపకు వెళ్లి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు పార్టీ నాయకులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, వైస్



కేశవరంలో జరిగిన మండల కాంగ్రెస్ సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి, పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, పాల్గొన్న నాయకులు

ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు జి.హన్మంతరెడ్డి, కొల్తూర్ సర్పంచు నల్ల శిల్పయాదగిరి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్లు బండి జగన్నాదం, ఉపసర్పంచు కటికెల వైద్యనాథ్, పూరెల్లి జైపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు దోసకాయల వెంకటేశ, తూము వేణు గోపాల్, బాలనర్సింహ్మా, లక్ష్మణ్, గ్రామాల పార్టీ అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కులాల,మతాల మధ్య చిచ్చు పెడుతున్న మాజీ గ్రంధాలయ చైర్మన్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రవీందర్‌రెడ్డి తదితరులు

**-ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్**
**-మరళీక్రిష్ణగౌడుపై విరుచికుపడ్డ బిఆర్ఎస్ నాయకులు**

**యాలాల ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :**
ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై అవాకులు చవాకులు మాట్లాడితే పరిణామాలు మరింత తీవ్రంగా ఉంటాయని యాలాల మండలబిఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్‌రెడ్డి హెచ్చరించారు.మంగళవారం ఆయన నాయకులు వడ్డెరాములు,వైస్ ఎంపిపి రమేష్,అరవింద్‌రెడ్డి,మహేష్‌రెడ్డి,శ్రీనివాస్,అక్బర్‌బాబా,పటేల్‌రెడ్డి,మధుసూధన్‌రెడ్డి తదితరులతో మీడియా సమావేశం నిర్వహించి మాజీ గ్రంధాలయ చైర్మన్ మురళీగౌడు ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలను వారుతీవ్రంగా ఖండించారు. మురళీ క్రిష్ణగౌడు రాజకీయాల్లో చీడపురుగులాంటివాడని వారు దుయ్యబట్టారు. ఎమ్మెల్యే పంచన ఉండి పదవులు అనుభవించిన సంగతి మరిచి ఎమ్మెల్యేపైనే ఆరోపణలు,విమర్శలు చేయడం తిన్నింటి వాసాలు లెక్కించడమేనని వారు అభివర్ణించారు.గత చరిత్ర మరిచిన మురళీ వాఖ్యలను తాండూరు ప్రజలు పట్టించుకోరన్నారు.తాండూరు ప్రాంతంలో ప్రజలను మోసం చేసిన ఆయన జైల్లో చిప్పకూడు తిన్న సంగతి మరిచి ప్రజాశ్రయస్సు కోరే పైలెట్‌పై నిత్యం ఇష్టానుసారంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు.కులాల మధ్య,మతాల మధ్య చిచ్చు పెట్టే మురళీని ప్రజలు తరిమికొడతారని వారు హెచ్చరించారు.కుల రాజకీయాలు, మతరాజకీయాలు చేసే మురళీని బిజెపి పార్టీ అధిష్ఠానం పార్టీ నుంచి వెలేయాలని వారు డిమాండ్ చేశారు.తాండూరులో మత రాజకీయాలను ప్రోత్సహించి జైలు పాలైనా ఇంకా సిగ్గురాక పోవడం విడ్డూరమన్నారు.మరోసారి ఎమ్మెల్యేపై ఆరోపణలు చేస్తే భారీ మూల్యం చల్లించుకోక తప్పదని వారు హెచ్చరించారు.

## లాల్‌గడిమలక్‌పేట్, బొమ్మరాసిపేట్ గ్రామాల్లో బిజెపి కార్నర్ సమావేశాలు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త**
లాల్‌గడిమలక్‌పేట్, బొమ్మరాసిపేట్ గ్రామాల్లో బిజెపి కార్నర్ మీటింగ్‌లు, ప్రజా గోస,బిజెపి భరోసా కార్యక్రమాలు జరిగాయి. శామీర్‌పేట మండలంలోని లాల్‌గడిమలక్‌పేట్‌లో, బొమ్మరాసిపేట్‌లో సోమవారం రాత్రి బిజెపి కార్నర్ మీటింగ్‌లు జరిగాయి. ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిజెపి నాయకులు సామల పవన్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో బిజెపి కార్నర్ మీటింగ్‌లు నిర్వహించారు. దీనిలో శామీర్‌పేట మండల బిజెపి సీనియర్ నాయకులు మామిళ్ల అశోక్, మండల బిజెపి అధ్యక్షులు కైర యాదగిరి, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి కీసరి నర్సింగ్‌రావు, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, బూత్‌ల అధ్యక్షులు, పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బిజెపిని ప్రజల్లోకి తీసుకవెళ్లటానికి ప్రజాగోస, బిజెపి భరోసా కార్యక్రమాలను, కార్నర్ మీటింగ్‌లను నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను పలువురు నాయకులు పాల్గొని ఎండగట్టారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు,అభివృద్దిని వివరిం చారు. శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు,బూత్ అధ్యక్షులు పార్టీ నాయకులతో పాటు కార్యక్రమాలను గ్రామాల్లో ఏర్పాటు చేసి విజయవంతం చేయటానికి కృషి చేస్తున్నారు.



శామీర్‌పేట మండలంలో బిజెపి కార్నర్ సమావేశాలు,ప్రజా గోస-బిజెపి భరోసా కార్యక్రమం పాల్గొన్న బిజెపి నాయకులు

## మరకత లింగాన్ని దర్శించుకున్న సీరియల్ నటి రూప



సీరియల్ నటి రూపను సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**శంకర్‌పల్లి, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11వ శతాబ్దానికి చెందిన మరకత శివలింగాన్ని మంగళవారం కళ్యాణం కమనీయం జీ తెలుగులో ప్రసారమయ్యే సీరియల్ నటి రూప స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు, అభిషేకాలు ఆలయ పూజారి సాయి శివ ఆధ్వర్యంలో చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు హన్మంత్ ఆమెను శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని అందజేశారు.

## మైనార్టీ పాఠశాలను తనిఖీ చేసిన న్యాయమూర్తి

**-పరిసరాలు, వంట గదుల అపరిశుభ్రతపై విచారం**

**సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** జాతీ, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిదర్‌రెడ్డి సూచనలు మేరకు జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంతరావు తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణను న్యాయమూర్తి కలియ తిరిగాడి పరిశుభ్రతను పరిశీలించారు. పరిసరాలు పరిశుభ్రంగా లేవని, పాఠశాల ఇరుకుగా ఉందని, విద్యను అందుకుంటున్న విద్యార్థులు అవస్థలుపడుతున్నారని విచారం వ్యక్తంచేశారు. భోజనాలు, వంటశాల అపరిశుభ్రంగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇకముందు పాఠశాలతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ హేమలతకు సూచించారు.

## కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం

**హుస్నాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** వరంగల్‌లో జరిగిన హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పాద యాత్రలో అక్కడి ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ అనుచరులు యూత్ కాంగ్రెస్‌నేత పవన్‌పై దాడిచేయడాన్ని ఖండిస్తూ మంగళవారం హుస్నాబాద్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చెన్నవేణి విద్యాసాగర్,మండల అధ్యక్షుడు పోచవేణి శ్రీశైలం, అక్కన్నపేట మండల అధ్యక్షుడు పొండ్రాల దాము, చిగురుమామిడి మండల పాల్గొన్నారు.

## వెంకటేష్‌కు జాతీయ కళారత్న అవార్డు

**హుస్నాబాద్ రూరల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలంలోని చౌటపల్లి గ్రామానికి చెందిన ఇప్పకాయల వెంకటేశంను కళారత్న జాతీయ అవార్డుకి ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షుడు నల్లా రామకృష్ణ తెలిపారు.మంగళవారం హైదరాబాద్ జాతీయ కార్యాలయలంలో ఎంపిక పత్రాన్ని వెంకటేష్‌కు అ ందజేశారు.ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ వెంకటేష్ గత 22ఏండ్లుగా విగ్రహాలు తయారు చేస్తూ తన కళానైపున్యాన్ని ప్రదర్శిస్తూ తన కళను చాటుకోవడంతో పాటు పలువురికి ఆర్థిక సహాయాలు చేస్తున్నందున ఈ అవార్డుకు ఎంపిక చేయడం జరిగిందన్నారు.

## స్వీయ సంరక్షణకు బహుమతిగా నిలుస్తుంది

నాగారం ఫిబ్రవరి21,ప్రభాతవార్త : సుప్రసిద్ధ స్పెషాలిటీ రిటైలర్‌లలో ఒకటి కావడంతో పాటుగా అమెరికాలో ఎక్కువ మంది అభిమానించే ప్రాగ్రాన్స్‌లకు నిలయమైన బాత్ అండ్ బాడీ వర్క్స్ తమ నూతన కలెక్షన్,డ్రీమ్ బ్రైట్‌ను విడుదల చేసింది.డ్రీమ్ బ్రైట్ విస్తృత శ్రేని ఉత్పత్తులను అందిస్తుంది.వీటిలో అనేక రకాలు ఉన్నాయి.ఆరోగ్యవంతంగా కనిపించే చర్మాన్ని బహిర్గతం చేస్తుంది. ఖచ్చితమైన స్వీయ సంరక్షణ బహుమతిగా డ్రీమ్ బ్రైట్ బబుల్ బాత్ నిలుస్తుంది.

## దేశ ప్రగతే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి**

**రాయపోల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర కొనసాగుతుందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం రాయపోల్ మండల పరిధిలోని బేగంపేట, వీరారెడ్డిపల్లి,అప్పాయపల్లి గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేఖ విధానాలను హాత్ సే హాత్ జోడో యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్తున్నట్లు ఆయన తెలిపారు.కేంద్రలో బిజెపి అధికారంలోకి వచ్చాక దేశంలో మతాల మధ్య చిచ్చుపెడ్డడం ద్వారా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని ఆరోపించారు. ప్రతిపక్షాలను ఈడి దాడులతో భయాందోళనకు గురిచేస్తున్నారని అన్నారు.అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా ఈయాత్ర కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కర్నాల శ్రీనివాస్,రేపాక తిరుపతి,ఐలపురం కనకయ్య, మద్దెల స్వామి, సుధాకర్, క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వికాస పిల్లలకు భరోసా బాలక్క

**-మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :** వికాస పిల్లలకు భరోసా బాల వికాస స్వచ్చంద సేవా సంస్థ అధ్యక్షురాలు బాలక్క అని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు.మంగళవారం హుస్నాబాద్‌లో బాల వికాస ఆధ్వర్యంలో అనాధ వికాస పిల్లల పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ బాలక్క అనాద పిల్లలకు భరోసా ఇస్తూ వారు చదువుకునేందుకు సెల్‌ఫోన్లతో పాటు ల్యాప్‌టాప్‌లు పంపిషీ చేయడం గొప్ప విషయమన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి,బాల వికాస వాటర్‌ఫెడ్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కేడం లింగమూర్తి, డైరెక్టర్ మల్లిఖార్జునరెడ్డి, వరియోగుల శ్రీనివాస్, బంక చందు,వెన్న రాజు,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కుక్కల బెడద నుంచి ప్రజలను కాపాడాలి

**సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త:** కుక్కలబెడద నుంచి ప్రజలను కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ అధికారులపై ఉందనికాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేట పట్టణంలోని పలు వార్డులలో వీధి కుక్కలు విచ్చల విడిగి తిరుగుతూ పిల్లలు, పెద్దలపైకి దాడికి వస్తున్నాయన్నారు. సిద్దిపేట పట్టణం నుంచి వీధి కుక్కలను పూర్తిగా తొలిగించాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సాయంత్రం వేళ్లల్లో పిల్లలు అడుకుంటుంటే కుక్కలు కరవడానికి వస్తున్నాయన్నారు. రాత్రి వేళ్లాలో బాటసారులు, వాహనాదారులు వెళ్తుంటే కుక్కలు పైకి ఏగబడుతున్నాయన్నారు. మున్సిపల్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి వీధి కుక్కలను పూర్తిగా తొలిగించాలన్నారు. ఇటీవల కుక్కల దాడిలో హైదారాబాద్‌లో చిన్నారి బాలుడు మృతి చెందిన సంఘటనను గుర్తుచేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మధు, హసుద్దీన్, అనిల్, రఘు, మాణిక్యం పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**నంగునూర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలోవచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అ పార్టీ నాయకులు దేవులపల్లి యాదగిరి, గంప మహేందర్‌రావు, డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ అన్నారు. హాత్ సే హాత్ యాత్రలో భాగంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్ అధ్వర్యంలో మండల పరిధిలోని మైసంపల్లిలో మంగళవారం పాదయాత్ర నిర్వహించారు. గ్రామంలో ప్రతి ఇంటికి తిరిగి కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో నడిచేది ప్రజల పాలనకాదని కెసిఅర్ కుటుంబ పాలనా ప్రజావ్యతిరేక పాలనా నడుస్తుందన్నారు. ప్రజలు సుఖ:సంతోషాలతో ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం.డి.ఇమామ్(అత్తు), ముద్దం లక్ష్మీ, బిక్షపతి, రామచంద్రం, యాదగిరి, అశోక్, రమేష్, పవన్, నాగరాజు, రాజిరెడ్డి,కనకయ్య, కృష్ణ, కిషన్, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, కిరణ్, స్వామి, కృష్ణ, శ్రీకాంత్, నర్సింలు, రాజు, కనకయ్యలు పాల్గొన్నారు.

## కబడ్డీ టోర్నమెంట్‌లో శ్రీసాయివాణికి ద్వితీయ బహుమతి



డిఈఓ విజయకుమారి నుంచి బహుమతి అందుకుంటున్న శ్రీసాయివాణి గ్రామర్ స్కూల్ విద్యార్థులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ జోడిమెట్లలోని శ్రీసాయివాణి గ్రామర్ స్కూల్ విద్యార్థులు ద్వితీయ బహుమతి పొందారు. కీసరగుట్టలో శ్రీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో శ్రీసామివాణి గ్రామర్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఆటతీరును ప్రదర్శించగా కబడ్డీలో ద్వితీయ బహుమతి పొంది రన్నరప్‌గా నిలిచారు. ఈసందర్భంగా మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి విజయకుమారీ, ఆర్‌డిఓ రవిల చేతుల మీదుగా విద్యార్థులు జ్ఞాపికలు, బహుమతి అందుకున్నారు. ఈకార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ తటాకం రమేశ్‌శర్మ, ఘట్‌కేసర్ ఎంఇఓ శశిధర్, స్కూల్ ప్రిన్సిపాల్ పి.అంజన్‌రెడ్డి, పీడీ వినోద్‌కుమార్, పిఇటి మల్లేశ్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు మంత్రి ట్రస్ట్ ఆర్థిక సాయం



చౌదరిగూడలో ఇస్తారి కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న వార్డుసభ్యులు, నాయకులు

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడలో మృతిచెందిన ఇద్దరి కుటుంబాలకు మల్లారెడ్డి సేవాట్రస్టు ద్వారా ఆర్థికసాయం అందించారు. చౌదరిగూడకు చెందిన పసులాది ఇస్తారి, మక్తా గ్రామానికి చెందిన చింతపంటి ఐలయ్యలు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ మృతుల వివరాలను మంత్రి మల్లారెడ్డికి తెలియజేయడంతో గ్రామబీఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. చౌదరిగూడలో ఇస్తారి, మక్తాలో ఐలయ్య కుటుంబసభ్యులను పరామర్శించిన వార్డుసభ్యులు, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఒక్కో కుటుంబానికి రూ.5 వేల చొప్పున పదివేయిల రుపాయలను మల్లారెడ్డి సేవాట్రస్టు ద్వారా అందించారు. ఈకార్యక్రమంలో వార్డుసభ్యులు బైరు లక్ష్మణ్‌గౌడ్, మంద స్వామిదాస్, గ్రామ బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్, మల్లారెడ్డి ట్రస్టు సభ్యులు వేణుగోవిందుదు, నాయకులు పాలడుగు సందీప్ రెడ్డి, కుర్ర వేగానంద్‌గౌడ్, గుంటి కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేద్దాం



షాబాద్‌లో గోడపత్రికను ఆవిష్కరిస్తున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు

**షాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**
మార్చి 12న జరిగే ఉద్యమకారుల ఆత్మగౌరవ సదస్సును విజయవంతం చేద్దామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం షాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రాం విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గోడపత్రికను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మార్చి 12న హైదరాబాద్‌లో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే సమావేశానికి ఉద్యమకారులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఉద్యమకారుల డిమాండ్లు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ పథకాల్లో 20శాతం తెలంగాణ ఉద్యమకారులకు కేటాయించాలన్నారు. నామినేటెడ్ పదవుల్లో ఉద్యమకారులకి ప్రాధాన్యం కల్పించాలన్నారు. ఉద్యమకారులకి పెన్షన్, ఉచిత బస్సు, ట్రైన్ పాసులను, ఆరోగ్య కార్డులను, 300గజాల ఇంటి స్థలాన్ని, వడ్డీలేని రుణాలని కేటాయించాలన్నారు. తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వతంత్ర సమరయోదులుగా గుర్తిం చి, గౌరవించి, అన్ని రాజకీయ పార్టీలు ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో విద్యార్థి ఉద్యమకారులకి కోట కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ ఇబ్రహీం, నాయకులు దేశమొళ్ల ఆంజనేయులు, కుమ్మరి చెన్నయ్య, వెంకటస్వామి, ఖలీల్, మతీన్,మహేశ్వర్‌రెడ్డి, దేశమొళ్ల శ్రీనివాస్, నవాజ్, శివకుమార్, రమేష్, బాల్‌రాజ్ తదితరులు ఉన్నారు.



మహాశివరాత్రిని సందర్భంగా మంగళవారం చేవెళ్ల శ్రీ వెంకటేశ్వరసామి దేవాయలంలోని స్వామిని దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు చేసిన వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునితారెడ్డి,మాజీ ఎమ్మెల్యే కెస్ రత్నం,దామరిగిద్ద సర్పంచ్ మలిపెద్ది వెంకటేశంగుప్తా, సామ మాణిక్యరెడ్డి,యాదగిరి, బ్యాగరి నర్సింలు, మాణిక్యం మాణిక్యరెడ్డి తదితరులు (చేవెళ్ళ - ప్రభాతవార్త)

## చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

**-దాడి చేసిన వ్యక్తిపై హత్య కేసు నమోదు : సీఐ**

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
మద్యం మత్తులో జరిగిన దాడిలో ఓవ్యక్తి గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..సిద్దిపేట జిల్లా ములుగు మండలం అన్నసాగర్ చిలాసాగర్‌కు చెందిన కందాడి సతీష్‌రెడ్డి, కందాడి శ్రీకాంత్‌రెడ్డి, కె.కన్నారెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, కె.శ్రీధర్‌రెడ్డిలు ఈనెల 13న అవుషాపూర్‌లోని రాక్‌ఎన్‌క్లేవ్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన వివాహ విందుకు హాజరు అయ్యారు. విందు పూర్తి చేసుకొని తిరుగు ప్రయాణంలో రాత్రి 1 గంటకు ఘట్‌కేసర్ బైపాస్ రహదారి మైసమ్మగుట్ట పక్కన ఉన్న వెంచర్ వద్దకు రాగానే కందాడి శ్రీకాంత్‌రెడ్డి కోపంతో కందాడి సతీష్‌రెడ్డిపై దాడికి దిగాడు. రాళ్లతో, చేతి కడెంతో సతీష్‌రెడ్డి కడుపు, చాతి, వెన్నుపూసపై కొట్టి శ్రీకాంత్‌రెడ్డి పారిపోయాడు. ఘటన స్థలంలోనే ఉన్న కన్నారెడ్డి, రఘువర్ధన్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డిలు సతీష్‌రెడ్డిపై శ్రీకాంత్‌రెడ్డి దాడి చేస్తుండగా చూసి నిలువరించలేదని తెలిపారు. గాయపడిన సతీష్‌రెడ్డిని జోడిమెట్లలోని క్యూర్ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స చేయించిన అనంతరం మెరుగై చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చేర్పించారని తెలిపారు. దాడిపై బాధితుడు సతీష్‌రెడ్డి సోదరుడు కందాడి ప్రభాకర్‌రెడ్డి ఈనెల 17న ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా దాడి కేసు నమోదు చేశారు. సతీష్‌రెడ్డి (29) ఆరోగ్య పరిస్థితి విషమించడంతో ఈనెల 20న పంజగుట్టలోని నిమ్స్ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ ఈనెల 21న మృతిచెందాడు. మృతిచెందిన సమాచాం మేరకు దాడి కేసును హత్య 302 సెక్షన్‌కు మార్చి దర్యాప్తు చేస్తున్నామని సీఐ అశోక్‌రెడ్డి తెలిపారు.

## వెంకమ్మగూడలో రాజకీయ ప్రముఖులకు ఘనసన్మానం

**-ఆధ్యాత్మిక శోభతో వెల్లివిరిసిన ఆలయ ప్రాంగణం**



వెంకమ్మగూడలో జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్‌తో పాటు ప్రముఖులను సన్మానించిన నాయకుల దృశ్యం

**నందిగామ ఫిబ్రవరి21,ప్రభాతవార్త :**
నందిగామ మండలం వెంకమ్మగూడలో మూడు రోజుల పాటు జరిగిన శ్రీ భ్రమరాంబ మల్లీఖార్జున స్వామి వేడుకలు ఘనంగా జరిగాయి.మంగళవారం శ్రీ భ్రమరాంబ మల్లీఖార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కనులపండవుగా సాగింది.ఈ వేడుకలకు హాజరైన ఆయా పార్టీల నేతలను ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్‌ను మాజీ ఎంపిపి ఎం.శివ శంకర్ గౌడ్‌ను కేశంపేట ఎంపిపి వై.రవిందర్ యాదవ్‌ను,కొత్తూరు ఎంపిపి పిన్నింటి మధుసూధన్ రెడ్డి,ఎంపిటిసి దేవల్లే కుమార్ గౌడ్‌ను,పలువురు సర్పంచ్‌లను,రాజకీయ నాయకులను సర్పంచ్ భర్త విరేందర్ గౌడ్,సింగిల్ విండో చైర్మన్ గోర్లపల్లి అశోకులు అతిథులకు శాలువాలు వేసి సన్మానించారు.ఉమ్మడి గ్రామస్థుల సహాయ సహకారంతో కళ్యాణ మహోత్సవాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## నాగారంలో బిజెపి కార్నర్ సమావేశం



**నాగారం ఫిబ్రవరి21,ప్రభాతవార్త :**
భారతీయ జనతా పార్టీ స్ట్రీట్ కార్నర్ సమావేశం శక్తి కేంద్ర ఇంచార్జీ ఏనుగు రాజిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 4వ.వార్డులో మంగళవారం 200,201,202 బూతులలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లాల తిరుమల్ రెడ్డి హాజరైనారు.ఈ కార్యక్రమంలో శ్యాం సుందర్ శర్మ మాజీ జడ్పిటిసి సభ్యులు మునుగంటి సురేష్,మాజీ ఎంపిటిసిలు తరిగుప్పల బలరాం,మునిగంటి నారాయణ,4వ.వార్డు కౌన్సిలర్ బుద్ధవరం లక్ష్మీ,పట్టణ పార్టీ అధ్యక్షుడు బుద్ధవరం వేణుగోపాల్,జిల్లా కార్యదర్శి ,మున్సిపల్ ఇంచార్జీ గుండ్ల ఆంజనేయులు, బూత్ అధ్యక్షుడు నాగేశ్వరావు,యశ్వంత్,రాజశేఖర్ రెడ్డి,పట్టణ ప్రధాన కార్యదర్శులు రామక్కపేట రవీందర్ రెడ్డి,నాగరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చేయూత

**ఆమనగల్లు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ 10వ వార్డు నివాసి మదనపురం వెంకటేశ్ గుండెపోటుతో కన్నుమూసాడు. మంగళవారం ఆచారి సేవా దళం సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ ఆర్థిక చేయూతనందించారు. సేవా దళం సభ్యులు ఎర్రవోలు మహేశ్, జెజ్జాయిల ఆనంద్, బొడ్డుపల్లి శ్రీనివాస్, కిట్టు, వంశీ, సురేశ్, కరుణాకర్, ఊరటి మల్లేశ్, వెంకటేశ్, తదితరులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి తమ ప్రగాఢ మదనాపురం వెంకటేశ్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గోలి తరపున బన్నెశేఖర్, ప్రశాంత్, శ్రీధర్, జగన్, శ్రీశైలం, మల్లేశ్, రాకేశ్, రాజేశ్, శివ, సిద్దులు మంగళవారం మృతుని కుటుంబ సభ్యులను కలుసుకుని పరామర్శించారు. గోలి సమకూర్చిన రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు.

## మంగళపల్లిలో ఛత్రపతి శోభాయాత్ర



మంగళపల్లిలో శోభాయాత్రలో పాల్గొన్న వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, సర్పంచ్ నర్సింహ్మారెడ్డి

**ఆమనగల్లు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం మంగళపల్లిలో ఛత్రపతి శివాజీ శోభాయాత్ర అంగరంగ వైభవంగా సాగింది. గ్రామ శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలు, శోభయాత్రలలో మండల వైస్ ఎంపిపి జక్కు అనంతరెడ్డి, సర్పంచ్ నర్సింహ్మారెడ్డిలతో కలిసి గ్రామ యువకులు, చిన్నారులు భారీ ఊరేగింపు నిర్వహించారు. అంతకు ముందు ఛత్రపతి శివాజీ చిత్రపటాన్ని ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామ ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించి సందడి చేశారు. కార్యక్రమంలో కెకెశ్రీను, రాఘవేందర్, హర్షవర్ధన్, సురేందర్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## మహిళలు పొదుపుతో పాటు అన్ని రంగాల్లో ముందుకు రావాలి

**-ముడిమ్యాల సర్పంచ్ శేరి స్వర్ణలత దర్శన్ పిలుపు**

**చేవెళ్ల ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**
మహిళలు పొదుపుతోపాటు అన్ని రంగాల్లో ముందుకురావాలని ముడిమ్యాల సర్పంచ్ శేరి స్వర్ణలత దర్శన్ పిలుపునిచ్చారు. మంగళవారం ముడ్యిమాల గ్రామంలోని డ్వాక్రా సంఘాల మహిళలకు లాప్‌టాప్, టెబుల్స్,60 కుర్చిలు, గ్రీన్ మ్యాట్లు, టేబుల్స్, డ్వాక్రా భవనానికి పెయింటింగ్,లైట్స్,ఫ్యాన్స్ వంటి వసతులను ముడిమ్యాల సర్పంచ్ శేరి స్వర్ణలత దర్శన్ తన స్వంత నిధులతో సమకుర్చారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు ముడిమ్యాల సర్పంచ్ శేరి స్వర్ణలత దర్శన్ దంపతులను పూలమాలలు, శాలువాతో సన్మానించార.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముడిమ్యాల సర్పంచ్ శేరి స్వర్ణలత దర్శన్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రాణించేందుకు తనవంతు సహకార అందిస్తామన్నారు.మహిళలు తలచుకుంటే ఎంతటి పనైనా చేయగలమని నిరూపించాలన్నారు. మహిళు ఎన్నో ఉన్నత పథవులను నిర్వహించారన్నారు.మహిళలు రాజకీయంగా ఎదుగాలన్నారు.కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



ముడిమ్యాల సర్పంచ్ శేరి స్వర్ణలత దర్శన్ దంపతులను సన్మానించిన డ్వాక్రా సంఘాల మహిళలు

## పేదలకు పట్టాలు ఇచ్చేవరకు పోరాటం

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి**



చేవెళ్ల మండల కేంద్రంలో పట్టాలో కోసం ఆందోళన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిపిఐ కార్యవర్గ సభ్యులు రామస్వామి

**చేవెళ్ల ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**
పేద ప్రజలకు పట్టాలను ఇచ్చేవరకు తమ పోరాటం ఆగదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వెసి ఎనిమిదవ రోజైన మంగళవారం పోరాటం ఉధృతం చేశారు. ఈ సందర్భంగా -సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రామస్వామి మాట్లాడుతూ ఇల్లులని ప్రతి పేదవాడికి పట్టాలను ఇవ్వాలన్నారు. పేదలకు పట్టాలను ఇప్పింతవరకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందన్నారు.పేదలకు న్యాయం చేయాలని కోరుతుంటే సంబందిత అదికారులు కెసులు నమోదు చేస్తున్నారన్నారు. కెసులకు భయపడేదిలేదని, జైలుకు వెళ్లటానికి కూడ సిద్దంగా ఉన్నామన్నారు. ప్రభుత్వం పేదలకు పట్టాలను ఇచ్చేవరకు పోరాటం కోనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభులింగం, కౌన్సిల్ సభ్యులు సుధాకర్ గౌడ్, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా అద్యక్షుడు అంజయ్య, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, షాబాద్ మండల కార్యదర్శి జంగయ్య,రుక్కయ్య, వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి క్రిష్ణాగౌడ్, రాములు గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, ఏఐటియుసి మండల ప్రధాన కార్యదర్శి శివయ్య, మండల మహిళ సంఘం అద్యక్షురాలు మంజుల పాల్గోన్నారు.

## షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి రూ.1.55 కోట్లు మంజూరు

**- ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన డిగ్రీ కళాశాల అధ్యాపకబృందం**



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న కళాశాల అధ్యపక బృందం

**షాద్‌నగర్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త) :**
అర్ధంతరంగా నిలిచిన షాద్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి రూ.1.55 కోట్లు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉందని కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. మంగళవారం షాద్ నగర్ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి రూ.1.55 కోట్లు మంజూరు చేసినందుకు కళాశాల అధ్యాపక బృందం స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను కలిసి శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ... ఈ విద్యా సంవత్సరంలో న్యాక్ గుర్తింపుకు వెళ్తున్న సందర్భంగా కళాశాల భవనం పూర్తిగా నిర్మించడానికి నిధులు మంజూరు చేసి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ పూర్తిగా సహకరించడం చాలా సంతోషంగా ఉందని, ఆయన అందించిన సహకారాన్ని ఎన్నటికి మరువలేనిదని వారు కొనియాడారు. అదేవిధంగా కళాశాలలో అవసరమైన మౌళిక సౌకర్యాలు కల్పించుకోవడానికి కొంత మంది దాతల సహకారం సహితం తీసుకుంటామని, కళాశాల రూపు రేఖలు మార్చి అన్ని సౌకర్యాలతో కొద్ది నెలల్లోనే అందుబాటులోకి రాబోతున్నామని, నియోజకవర్గంలోనే ఒక ఆధునిక కళాశాలగా మార్చబోతున్నామని అన్నారు. ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన వారిలో రంగారెడ్డి జిల్లా జడ్పీ వైస్ ఛైర్మన్ ఈట గణేష్, స్పేస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్. రవీందర్‌రెడ్డి, స్థానిక కౌన్సిలర్, తదితర అధ్యాపక బృందం, ఉన్నారు.

## నిజాం వారసులకు ఇచ్చిన గౌరవం దళిత ఎమ్మెల్యేకు దక్కలేదు

**బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష**

**యాచారం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ప్రజానీకాన్ని హింసించిన నిజాం వారసులకు ఇచ్చిన గౌరవం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళిత ఎమ్మెల్యేకు ఇవ్వలేదని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష ఆవేదన వ్యక్తం చేశారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న మృతి చెందితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంత్యక్రియలను అధికారకంగా జరపకపోవడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1994 నుండి ఐదుసార్లు కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా గెలిచి తుదిశ్వాస వరకు ప్రజా సేవ కోసం తపించిన అజాతశత్రువు సాయన్న అని కొనియాడారు. కంటోన్మెంట్ ప్రజాబంధువుగా తిరుగులేని దళిత నాయకుడిగా ఉమ్మడి రాష్ట్రంలోనే కాక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుని తనువు చాలించిన సాయన్న లోటు తీర్చలేనిదన్నారు. అధికారంగా అంత్యక్రియలు నిర్వహిస్తామని చెప్పిన ప్రభుత్వం అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఎంతో మంది సినీ నటులు, మరెంతో మంది రాజకీయ నేతల అంత్యక్రియలు తెలంగాణ ప్రభుత్వం అధికారకంగా నిర్వహించిన విషయాన్ని బిజెపి స్వాగతిస్తున్నప్పటికీ మూడు దశాబ్దాలుగా ప్రజా సేవలో నిమగ్నమైన దళిత నేత అంత్యక్రియలు అధికారకంగా నిర్వహించకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ రాక్షసానందం పొందడం దొరతనానికి తార్కాణమన్నారు. ఏడవ నిజాం మనవడు ముకరంజా బహదూర్ టర్కీలో చనిపోతే ప్రత్యేక విమానంలో పార్థీవదేహాన్ని తీసుకువచ్చి అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించి తెలంగాణ దళిత నేత సాయన్న అంత్యక్రియలు అధికారకంగా నిర్వహించకపోవడం వెనుక ఆంతర్యమేమిటో చెప్పాలన్నారు. ప్రత్యేక రాష్ట్ర చరిత్రలో దళితుల ఆత్మగౌరవాన్ని సవాల్ చేస్తున్న కెసిఆర్ వైఖరిని ఘాటుగానే ఎదుర్కొంటామని, మాజీ సీఎంగా బిరుదు ఇచ్చి లాంఛనంగా సత్కరిస్తామని ఆయన తెలిపారు.

## కెసిఆర్ పథకాలు దేశానికి ఆదర్శం : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

**తలకొండపల్లి ఫిబ్రవరి 21,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు దేశానికే ఆదర్శమని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. మంగళవారం తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బిజెపి పార్టీలో నుంచి ఎమ్మెల్యే స్వగృహంలో జూలపల్లి సర్పంచ్ అలివేలమ్మ, బిఆర్ఎస్ నాయకులు విజయ్ కుమార్ రెడ్డిల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే విధంగా సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ అభివృద్ధి పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నాయకత్వంలోనే జరుగుతున్నాయన్నారు.కెసిఆర్ పాలన ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు.కల్వకురినత నియోజకవర్గంలోని వివిధ పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి స్వచ్ఛందంగా వచ్చి కలుస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జూలపల్లి బీఆర్ఎస్ నాయకులు విజయ కుమార్ రెడ్డి,తలకొండపల్లి మండల మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు దశరథ్ నాయక్, గడ్డమీది తండా సర్పంచ్ ఈశ్వర్ నాయక్,వెంకట్రావుపేట సర్పంచ్ హైమావతి రమేష్,గ్రామస్తులు గోపాల్,మల్లేష్,మహేష్,వెంకటేష్,రమేష్,పాల్గొన్నారు.



## ఆమనగల్లులో ఐక్యత భారీ ర్యాలీ



ఆమనగల్లులో జెండా ఊపి ర్యాలీ నిర్వహిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** ప్రముఖ సామాజిక సేవా సంస్థ ఐక్యత ఫౌండేషన్ మంగళవారం ఆమనగల్లు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించింది. నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో ఐక్యత ఫౌండేషన్ కార్యాలయం పురస్కరించుకుని ఆమనగల్లు పట్టణ సమీపంలోని కార్యాలయం నుండి పలు వాహనాలు, ద్విచక్ర వాహనాలతో ర్యాలీ నిర్వహించి బయలుదేరారు. ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రాజీవ్ చౌరస్తాలో పెద్దఎత్తున బాణాసంచా కాల్చి సందడి చేశారు. అనంతరం వెల్దండ బయలుదేరి వెళ్ళారు. కాగా గత కొంతకాలంగా ఐక్యత ఫౌండేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమలు నిర్వహిస్తూ నియోజకవర్గంలో తమకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న విషయం పాఠకులకు విధితమే. కార్యక్రమంలో ఫౌండేషన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సుంకిరెడ్డి వరప్రసాద్‌రెడ్డి, ప్రతినిధులు గన్నోజు సత్యం, చంద్రశేఖర్, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం





పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**కడ్తాల్,ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
ఆనందం, ఉద్వేగం, ఆప్యాయత పలకరింపులు, చిన్ననాటి జ్ఞాపకాలు చిలిపి ముచ్చట్లు, సెల్ఫీలు మధురమైన జ్ఞాపకాలతో ఆ ప్రాంతమంతా సందడిగా నెలకొంది. ఆమనగల్ మండలం ఆకుతోటపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1995, సంవత్సరంలో ఎస్‌ఎసి పూర్తి చేసుకున్న విద్యార్థులు దాదాపు 28 సంవత్సరాల తర్వాత మంగళవారం కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకోవడంతో వారి సంతోషాలకు అవధులు లేకుండా పోయాయి. ఒకరినొకరు ఆన్యాయంగా పలకరించుకున్నారు. భవిష్యత్తులో పలు సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో వల్లభదాస్, వీరేష్‌గౌడ్, అర్థప్రసాద్, మంచుకొండ రాజు, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, నరసింహగౌడ్, వీరయ్య, సుధాకర్, రాజశేఖర్, రమేష్, అల్లాజిగౌడ్, బాలస్వామిగౌడ్, అనిత, రాధిక, ఊర్మిళ, వనజ, ప్రభావతి, మాధురి, శోభారాణి, రోహిణి, పద్మ, అలివేలు, వెంకటమ్మ, స్వప్నలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన తాడిపర్తి ముదిరాజ్ సంఘం నాయకులు



ఎమ్మెల్యేను కలిసిన ముదిరాజ్ సంఘం నాయకులు

**యాచారం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని తాడిపర్తి ముదిరాజు సంఘం నాయకులు మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ భవనం మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించి రూ. 10 లక్షలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ముదిరాజ్ సంఘం తరపున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ అధ్యక్షులు బైకని మల్లేష్, ఉపాధ్యక్షులు ముప్పిడి సంజీవ, మద్యాల శశికళ, బొక్క శ్రీధర్‌రెడ్డి, కటికపెల్లి శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానించిన సిద్దేశ్వర ఆలయ కమిటీ



బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ శేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**యాచారం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని సిద్దేశ్వర ఆలయంలో మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా బిఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ బిలకంటి చంద్రశేఖర్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా దగ్గరుండి అన్నీ తానై చూసుకుంటూ కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు, నిర్వాహకులు చంద్రశేఖర్‌రెడ్డి కార్యాలయంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అతి పురాతన దేవాలయమైన సిద్దేశ్వర ఆలయ అభివృద్దే లక్ష్యంగా తాను పనిచేస్తానని, బిఎన్ఆర్ ట్రస్టు నుండి దేవాలయానికి సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. అతి త్వరలోనే ఒక స్థపతిని తీసుకువచ్చి పునర్నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాళ్ల జంగయ్య, ముచ్చర్ల వెంకటరమణ, కొండాపురం పాండు, కొంగరి లింగం పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఆర్‌టిసి డ్రైవర్ మృతి

**యాచారం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాల్ గ్రామానికి చెందిన ఎస్‌కె అక్రమ్‌పాషా ఇబ్రహీంపట్నం ఆర్‌టిసి డిపోలో 2010 నుండి ఆర్టీసి డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి అకస్మాత్తుగా గుర్రై అక్రమ్ పాషా మృతి చెందాడు. మంగళవారం ఆర్టీసి డిపో అధికారులు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించారు. దహన సంస్కారాల నిమిత్తం రూ. 20 వేలు అందజేశారు. మృతునికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిపో అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

**-వికారాబాద్ జడ్పీ చైర్మన్ సునీతారెడ్డి**



చేవెళ్ల శ్రీ వెంకటేశ్వరసామి దేవాయలం ప్రాంగణంలో అన్నదానం చేస్తున్న వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునితారెడ్డి

**చేవెళ్ల ఫిబ్రవరి 21,ప్రభాతవార్త**
అన్నదాత సుఖీ..భవ..అంటూ..అన్నదానం మహాదానమని వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునితారెడ్డి అన్నారు.మంగళవారం చేవెళ్ల మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో చేవెళ్ల మాజీ ఎంపిపి మంగలి బాల్‌రాజ్ మరియు అయన కుమారులు మంగలి యాదగిరి,మంగలి వెంకటేష్‌లు ఏర్పాటు చేసిన అన్నదానంను ప్రారంబించారు.ఈ సందర్బంగా వికారాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ పట్నం సునితారెడ్డి మాట్లాడుతూ వివిద ప్రాంతాల నుండి చేవెళ్ల జాతరకు వస్తున్న భక్తులకు అన్నదానం చేయడం నిజంగా గర్వించదగ్గ విషయమన్నారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అన్నదానం చేయడం మంచి పని అన్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వారికి ఆకలి తీర్చడం కోసం నిరంతరం అన్నదానం చేయాలన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను చేపట్టాలన్నారు. జాతరకు వచ్చిన భక్తులతోపాటు ఎవరైన అన్నం తినేందుకు అవకాశం కల్పించాలన్నారు. ఎన్నికోట్లున్న ఎం లాభం నలుగురికి అన్నదానం చేయడం మూలంగా పుణ్యం లబిస్తుందన్నారు.ఈ కార్యాక్రమంలో చేవెళ్ల ఏమ్మెల్యే కాలే యాదయ్య, మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం, మాజీ ఎంపిపి బాల్‌రాజ్,సర్పంచులు వెంకటేశంగుప్తా, బీమయ్య, జాంగిర్, సీనియర్ నాయకులు మల్గారి రమణారెడ్డి, మర్పల్లి క్రిష్టారెడ్డి,సామ మాణిక్యరెడ్డి, మంగలి యాదగిరి, గుడ్డెన్నోళ్ళ మానిక్యం, నాగరాజుగౌడ్, బ్యాగరి నర్సింలు, మల్కాపూర్ మానిక్యరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

## కలసి పనిచేద్దాం.. అభివృద్ధిని సాధిద్దాం



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి

**కడ్తాల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
కడ్తాల్ పట్టణ కేంద్రం, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గూడూరు లక్ష్మి నరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామ సభలో పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. గ్రామ పంచాయతీ ప్రజలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను గ్రామ సభ దృష్టికి తీసుకురాగా సర్పంచ్ స్పందిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించనున్నట్లు సభకు తెలియజేశారు. సర్వే నం. 5,6,7,8లలో గతంలో అనుమతి పొందిన డిటిసిపి లే ఔట్లలో నివాస గృహాలు ఏర్పాటైనందున వీధిలైట్లు, అంతర్గత మురుగు కాలువలు, సిసి రోడ్లు మొదలగు అభివృద్ధి పనులు చేపట్టాలని కోరారు. గతంలో చేసిన అభివృద్ధి పనులను సభకు తెలియజేసి భవిష్యత్తులో పార్టీలకతీతంగా, రాజకీయాలకతీతంగా అందరం కలసి పనిచేస్తూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రేపటినుండి ప్రారంభమయ్యే కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, అందత్వ నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీనివాస్‌రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణ, మార్కెట్ డైరెక్టర్ లాయక్ అలీ, సింగిల్‌విండో డైరెక్టర్ చేగూరి వెంకటేష్, వార్డు సభ్యులు బాచిరెడ్డి, నరెందర్‌రెడ్డి, దోనాదుల మహేష్, రామచంద్రయ్య, అధికారులు డా. కిరణ్‌కుమార్, నోడల్ అధికారి జంగయ్య, ఆశా వర్కర్లు, అంగన్‌వాడిలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ సంగిత శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి ఫిబ్రవరి21,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ఎమ్మెల్యే యాదవ్ సహకారంతో ఎన్‌ఆర్‌ఈజిఎస్ నిధుల నుండి మంజూరైన 20లక్షల రూపాయలతో సిసి రోడ్డు పనులను సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్బంగా సర్పంచ్ సంగీత శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని గ్రామ అభివృద్దే తన ధ్యేయమని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మూజీబూర్ రహెమాన్,పాక్స్ చైర్మన్ కూన రవి,మాజీ ఎంపిటిసి శ్రీనివాస మూర్తి,ఉప సర్పంచ్ అజీజ్,ఎంపిటిసి అంబాజీ,కార్యదర్శి శరత్ కుమార్,వార్డు సభ్యుడు యాదయ్య,విజయ్ కుమార్,మనెమ్మ,పెంటయ్య గౌడ్,జంగయ్య,రైతు సమన్వయ కమిటీ అధ్యక్షుడు,నరేందర్ గౌడ్,నాయకులు గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీకాంత్,దస్తగిరి,శ్రీను,రాజు గుప్తా,వెంకటయ్య,హరిమోహన్ రెడ్డి,గిరి,అంజి,చెన్నయ్య, రవి,సత్యం,జంగయ్య,కృష్ణయ్య,సుల్తాన్,శ్రీశైలం,నర్సింహ,సాయి,పాల్గొన్నారు.

## ఎంపిటిసి సుధాకర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**తలకొండపల్లి ఫిబ్రవరి21,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆస్పత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ఆయనను పరామర్శించి మనోధైర్యం చెప్పారు. అనంతరం డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.సుధాకర్ రెడ్డిని పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,చెన్నారం సర్పంచ్ భాస్కర్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ..

**తలకొండపల్లి ఫిబ్రవరి21,ప్రభాతవార్త :**
స్వయం పరిపాలన దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం తలకొండపల్లి మండలంలోని జడ్పిహెచ్ఎస్ గట్టుఇప్పలపల్లి పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.హెచ్ఎంగా జగన్,డిఈఓగా నందిని,డిప్యూటీ ఈఓగా తరుణ్,ఎంఈఓగా నవనీత వ్యవహరించారు.చక్కగా పాఠాలు బోధించిన విద్యార్థులను పాఠశాల హెచ్ఎం కృష్ణయ్య,ఉపాధ్యాయ బృందం అభినందించారు.ఈ సందర్భంగా హెచ్ఎం కృష్ణయ్య మాట్లాడుతూ... విద్యార్థులు తమ ఉన్నత లక్ష్య సాధన కోసం నిరంతరం కృషి చేయాలని,10వ తరగతిలో అందరూ మంచి మార్కులు సాధించి పాఠశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ జంగయ్య,సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,వైస్ ఎంపిపి శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బాలస్వామి,ఉపాధ్యాయులు శ్రీధర్,రాములయ్య, లక్ష్మణ్,శ్రీనివాస్,మహేందర్,వెంకటేశ్వరమ్మ,క్రిష్ణ,ప్రేమయ్య,అనురాధ,పాల్గొన్నారు.



## సేవాలాల్ జయంతి ముగింపు సభను విజయవంతం చేయండి

### -జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శివరాం నాయక్



**చౌడపూర్ ఫిబ్రవరి21,ప్రభాతవార్త :**
మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షుడు శివరాం నాయక్ మరియు బంజారా నాయకులు ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 284వ జయంతి ముగింపు సభ బుధవారం నిర్వహిస్తున్నట్టు పత్రికా సమావేశంలో తెలిపారు.కుల మతాలకు అతీతంగా నాయకులు,యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి నాయక్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గోపాల్ నాయక్,మండల ఉపాధ్యక్షుడు నరసింహ నాయక్, ప్రధాన కార్యదర్శి వెంకటయ్య గౌడ్,చేవ్య యాదయ్య,నిల్య నాయక్, రాము,పాల్గొన్నారు.

## మురికి కాలువ నిర్మాణ పనుల తనిఖీ



**మేడ్చల్ ఫిబ్రవరి21,ప్రభాతవార్త :**
మేడ్చల్‌లోని గుండ్లపోచంపల్లి పరిధిలోని 13వ.వార్డులో 3.5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న అంతర్గత మురికి కాలువ నిర్మాణ పనులను స్థానిక కౌన్సిలర్ దొడ్ల మల్లిఖార్జున్ ముదిరాజ్‌తో కలిసి కమిషనర్ వి.రాములు ,డిఈ దుర్గాప్రసాద్,హరికృష్ణ,సహు పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

### హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి : ఎంపీడీఓ



హరితహారం కింద నాటిన మొక్కల చుట్టు పిచ్చి మొక్కల తొలగించడంతో వాటిని పరిశీలిస్తున్న ఎంపీడీఓ లక్ష్మినారాయణ,

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త;**
గ్రామాలల్లో హరితహారం కింద నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీఓ లక్ష్మినారాయణ అన్నారు. మంగళవారం నాడు కోట్‌పల్లి మండల పరిధిలోని ఇందోల్ గ్రామంలో పర్యాటించి రోడ్డుకు ఇరువైపుల నాటిన హరితహారం కింద నాటిన మొక్కల చుట్టూ పిచ్చి మొక్కలను తోలగించాలన్నారు. ఎండాకాలం సందర్భంగా ప్రతి రెండు రోజులకు ఒకసారి మొక్కలకు నీళ్లు పెట్టాలని వారు పేర్కొన్నారు,

## అర్ధరాత్రి తాండూరులో హైడ్రామా .!

### - జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఇంటిపై దాడి



మురళీగౌడ్ ఇంట్లో ధ్వంసమైన ఫర్నీచర్.

**తాండూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా తాండూరులో సోమవారం అర్ధరాత్రి హైడ్రామా నెలకొంది. జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్ ఇంటిపై కొందరు యువకులు దాడికి పాల్పడ్డారు. అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి రాళ్లతో దాడికి పాల్పడుతూ భీభత్సం సృష్టించారు. ఈ సంఘటన తాండూరులో తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. తాండూరు నియోజకవర్గం యాలాల మండలం దేవనూర్ శివస్వాముల ఘటనలో జైలుకు వెళ్లిన మురళీకృష్ణగౌడ్ సోమవారం బేయిల్‌పై విడుదలయ్యారు. జైలు నుండి విడుదలైన మురళీగౌడ్ మీడియాతో మాట్లాడుతూ తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో ఎమ్మెల్యేపై వ్యాఖ్యలను జీర్ణించుకోలేని ఆయన అనుచరులు సోమవారం రాత్రి మురళీగౌడ్ ఇంటిపై దాడికి పాల్పడ్డారు. ఇంటి తలుపులు బద్దలుకొట్టి ఇంట్లోకి ప్రవేశించి ఫర్నిచర్‌ను, ఇంటి ముందు ఉన్న వాహనాలను ధ్వంసం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు మురళీగౌడ్ ఇంటికి చేరుకొని ఆందోళనకారులను తరిమివేశారు.

### మృతుని కుటుంబానికి బిఎంఆర్ పౌండేషన్ సహాయం

**దోమ.ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :**
మండల పరిధిలోని దోర్నాల్‌పల్లి గ్రామములో ఉప్పరి నర్సయ్య అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డి మంగళవారం నాడు మృతుని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు.ప్రభుత్వం నుండి రావలసిన రైతుబీమా ఇతర సదుపాయాలు వెంటనే అందిస్తామని కుటుంబ సభ్యులకు తెలియజేశారు.కుటుంబపెద్ద ఉప్పరినర్సయ్య మరణించడంతో తక్షణ సహాయం కోసం బిఎంఆర్ పౌండేషన్ ద్వారా 5000 వేలరూపాయలు నగదు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ యాదయ్యగౌడ్,పాఠశాల చైర్మెన్ గౌస్,గోవర్ధన్,సుబాన్ తదితరులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న మనోహర్‌రెడ్డి

# మురళీక్రిష్ణగౌడ్ నోరు అదుపులో పెట్టుకో

### -మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్



మాట్లాడుతున్న కోహీర్ శ్రీనివాస్

**పెద్దేముల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
మురళీక్రిష్ణ గౌడ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని, ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై వ్యక్తిగత విమర్శలు చేస్తే సహించేదిలేదని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం పెద్దేముల్ మండల కేంద్రంలోని బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో కోహీర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పెద్దేముల్‌లో ఎమ్మెల్యే పేరు చెప్పుకొని సుద్ద వ్యాపారం చేయలేదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యేను పార్టీ నేతలు ఎవరు కలువకుండా తన స్వార్థ ఏజెండాను అమలు చేసారని ఆరోపించారు. శివస్వాములను రెచ్చగొట్టి ధర్నా చేయించింది మురళిగౌడ్ కాదా అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే అండదండలతోనే గ్రంథాలయ చైర్మెన్ పదవి చేపట్టలేదా అని అన్నారు. ఎమ్మెల్యేపై వ్యక్తిగత విమర్శలు చేస్తే తాండూరులో తిరగనివ్వబోమని హెచ్చరించారు. 30 ఏళ్ళలో జరగని అభివృద్ధి నాలుగేళ్ళలో పైలెట్ రోహిత్‌రెడ్డి చేసి చూపించారని అన్నారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధిని చూసి మురళిగౌడ్ జీర్ణించుకోలేక వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని,అవన్ని మానుకోకపోతే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్‌పార్టీ ప్రధానకార్యదర్శి సి.రంగయ్య, రైతుబంధు కన్వీనర్ క్రిష్ణగౌడ్, మాజీ వైస్ యంపిపి గోపాల్‌రెడ్డి,సీనియర్ నాయకులు మారెపల్లి పి.వెంకట్‌రెడ్డి, నరేష్‌రెడ్డి, శిబ్లి,ఉపేందర్, రవి నాయక్, వెంకట్‌శ్రీను, సి.రాములు, పెద్దేముల్ బిఆర్ఎస్ గ్రామ కమిటి అధ్యక్షుడు డివై ప్రసాద్, వెంకట్,బంగ్లా రఘు తదితరులు పాల్గొన్నారు.



మురళీక్రిష్ణగౌడ్‌పై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు

## ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం : చైర్మన్ ఉప్పరి మహేందర్

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త;**
తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిపై మురళీక్రిష్ణగౌడ్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించమని కోట్‌పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్ అన్నారు. కోట్‌పల్లి మండల కేంద్రంలోని మంగళవారం నాడు మురళీక్రిష్ణగౌడ్ అనుచిత వ్యాఖ్యలు చేశారని పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ నాయకులు పిర్యాదు చేశారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ. తాండూర్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డిపై మురళీక్రిష్ణగౌడ్ నోరు పారేసుకోవడం సమంజసం కాదన్నారు.ఎమ్మెల్యే గారి బిక్షతోటే జిల్లా గ్రంథాలయం చైర్మన్ అయినావు అని గుర్తించుకో అన్నారు. ఎమ్మెల్యే వెంబడి ఉండి ఎన్నో అక్రమాలకు పాల్పడినావు అని అన్నారు. ఈరోజు ఎమ్మెల్యే గారి గురించి మాట్లాడడానికి సిగ్గుండాలన్నారు. తాండూర్ ప్రజలందరూ రోహిత్‌రెడ్డి పనిని చూసి ప్రజలందరు బ్రహ్మరథం పడుతుంటే కావలని కొన్ని నీలాంటి చీడ పురుగులు పిచ్చి మాటలు మాట్లాడితే సహించేది లేదని వారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో మత్స్య సహకార సంఘం అధ్యక్షులు అనంద్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లక్కాకుల మల్లేశం, పతాంగె పాండు, అనిల్‌దొర, బిఆర్ఎస్ పార్టీ కోట్‌పల్లి అధ్యక్షులు శ్రీనివాస్‌గుప్తా,అన్నాసాగర్ అధ్యక్షులు క్రిష్ణ, లింగంపల్లి అధ్యక్షులు అనంత్‌రెడ్డి, బుగ్గాపూరం ఇంచార్జీ నర్సిములుగౌడ్, మండల నాయకులు ఒగులాపూరం రాజు, మోసిన్, సూశీల్‌కుమార్, మంగళి నాగేష్, దినేష్‌కుమార్, చిన్న, పాండు, బందప్ప, దిలీప్‌కుమార్, నర్సిములు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# ప్రతి ఒక్కరికి చేతి గుర్తు ప్రత్యేకతను తెలియజేయాలి

### -మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
చేతిలో ఫోన్ ఉన్న ప్రతి ఒక్కరికి చేతి గుర్తు ప్రత్యేకతను తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులకు మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ దిశా నిర్దేశం చేశారు. మంగళవారం మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ నివాసంలో టీపీసీసీ షోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి చామల రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని సోషల్ మీడియా కో ఆర్డినేటర్ల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం హవాను చాటేందుకు ప్రతి కార్యకర్త సంసిద్ధులై ఉండాలని అన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు, చేసిన అభివృద్ధి పనులను సోషల్ మీడియా వేదికగా ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయాలన్నారు. సోషల్ మీడియాలో సందేశాన్ని పంపేటప్పుడు ఇబ్బందులు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో ఫోన్ లేని వ్యక్తి లేరని, పిల్లలు మొదలు వృద్ధుల వరకు ఫోన్‌లను వినియోగిస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా నాయకులు చురుకుగా ఉంటూ ఎప్పటికప్పుడు అధికార టీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అవినీతిని ప్రజలకు తెలియజేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేయబోయే కార్యక్రమాలను ప్రజలకు చేరవేసే బాధ్యత ప్రతి ఒక్క సోషల్ మీడియా నాయకుడి పై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు తెలిసేవిదంగా సోషల్ మీడియా నాయకులు పని చేయాలని సూచించారు. సామాజిక మధ్యమాల్లో చురుకుగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి శక్తి వంచన లేకుండ కృషి చేయాలని పేర్కొన్నారు. పార్టీ పటిష్టత కోసం కష్టపడ్డ ప్రతి నాయకునికి భవిష్యత్తులో తగిన ప్రాధాన్యత ఉంటుందాని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు శ్రీనివాస్ ముదిరాజ్, ఆశరాఫ్‌అలీ, సిద్దయ్య ముదిరాజ్, అజీమ్, నర్సింగ్, నరేందర్, మహేందర్, గౌస్, నందు తదితరులు పాల్గొన్నారు



సోషల్ మీడియా నాయకులతో మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

## బిజెపి, బిఆర్ఎస్‌లది రౌడీ రాజకీయం

### - నేతల ఇండ్లపై దాడులు అప్రజాస్వామికం
### - జైలు నుండి బెయిల్‌పై వచ్చిన వ్యక్తులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం నేరం
### - ఏఐసీసీ నేత రమేష్ మహారాజ్ ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న రమేష్ మహారాజ్.

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
బీజేపీ, బీఆర్ఎస్‌లది రౌడీ రాజకీయమని ఏఐసీసీ నేత రమేష్ మహారాజ్ ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సోమవారం రాత్రి బీజేపీ నాయకులు మురళికృష్ణగౌడ్ ఇంటిపై జరిగిన దాడి ఘటనను కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమని అన్నారు. జైలు నుండి బైటకు వచ్చిన మురళీగౌడ్ రెచ్చగొట్టే మాట్లాడటం కూడ తప్పని అన్నారు. అంతేకాకుండా తాండూరు ప్రజలకు అంతా తెలుసని రోహిత్‌రెడ్డి అంటే మురళీగౌడ్, మురళీగౌడ్ అంటే రోహిత్‌రెడ్డి కలిసి పనిచేశారని, ఏదో లావాదేవీల్లో వచ్చిన మనస్పర్థలతో పార్టీ నుండి బయటకు వచ్చారని అన్నారు. ప్రస్తుత పరిస్థితిల్లో బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే సహించలేక ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి వర్గీయులు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఎంతో ప్రశాతంగా ఉన్న తాండూరు వాతావరణాన్ని పూర్తిగా రౌడీయిజంగా మార్చారని విమర్శించారు. తాండూరు ప్రాంతంలో పూర్తిగా ఇసుక మాఫియా రెచ్చిపోతుందని అన్నారు. పోలీసులు కూడ పూర్తిగా బీఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా వ్యవహారిస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ జెడ్పిటీసీ ధారాసింగ్, ఉత్తంచంద్, జనార్దన్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు ప్రబాకర్‌గౌడ్, నాయకులు భీమయ్య, పి.బస్వరాజ్, బంటు వేణుగోపాల్, బాతుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకమ్మగూడలో వైభవంగా శివపార్వతుల కల్యాణం

### -బండమీది జాతరలో కిక్కిరిసిన భక్తజనం

**నందిగామ ఫిబ్రవరి21,ప్రభాతవార్త :** నందిగామ మండలం వెంకమ్మ గూడ గ్రామ శివారులో ఉన్న శ్రీ భ్రమరాంభ మల్లీఖార్జున దేవాలయంలో మంగళవారం గ్రామస్థుల ఆధ్వర్యంలో వెదబ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.గ్రామ శివారులో ఉన్న ఈ ఆలయం శివనామస్మరణతో మారుమ్రోగింది.మండలంలోని నలుమూలల నుండి వచ్చిన భక్తులకు ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణానికి ప్రముఖ సంఘసేవకులు చెరుకు సరోత్తం రెడ్డి -భారతి దంపతులు స్వామివారికి పుస్తేమెట్టెలు సమర్పించారు.కళ్యాణం జరిపించి స్వామి కృపకు పాత్రులైయ్యారు.

**లోక కళ్యాణం కోసమే ...**

లోక కళ్యాణం కోసమే భగవంతుడు అవతారం ఎత్తాడని,భక్తి మార్గం ద్వారనే ముక్తిమార్గమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.ప్రతి ఒక్కరూ దైవమార్గాన్ని అనుసరిస్తేనే కుటుంబంలో,సమాజంలో సుఖశాంతులు వెల్లివిరుస్తాయని అన్నారు.ఈ వేడుకల్లో సర్పంచ్ బుయ్యనీ రజనీత వీరేందర్ గౌడ్,ఎంపిపి ఎం.ప్రియాంక,కేశంపేట ఎంపిపి వై.రవిందర్ యాదవ్,కొత్తూరు ఎంపిపి పిన్నింటి మధుసూధన్ రెడ్డి,మాజీ ఎంపిపి ఎం.శివశంకర్ గౌడ్,షాద్‌నగర్ ఎఎంసి మాజీ చైర్మన్ నారాయణ రెడ్డి,చెగూరు ఎపిఎస్ చైర్మన్ జి.అశోక్,మాజీ చైర్మన్ విఠల్ ,సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్య ,ఎంపిడివో బాల్ రెడ్డి,ఎంపిఓ గిరిరాజ్,గూడూరు సర్పంచ్ సత్తయ్య,నర్సప్పగూడ సర్పంచ్ గోవిందు,అశోక్,ఎంపిటిసి దేపల్లే కుమార్ గౌడ్,నాయకులు డి.సతీష్ పటేల్,బండి రాజు,పట్వారీ శ్రావణ్, సాలయ్య,పాండు కావలి కృష్ణ,ఎమ్మె సత్యనారాయణ,కాట్న శ్రీశైలం,మాజీ సర్పంచ్ మణెమ్మ,మల్లేష్ ,ఎం.రాజు గౌడ్,పబ్బె శేఖర్,వీరేశం పంతులు,బుయ్యని మల్లేష్ గౌడ్,బుయ్యనీ శ్రీనివాస్ గౌడ్,శివాగౌడ్,దేపల్లే శ్రీశైలం గౌడ్,శేఖరప్ప సుధాకర్ అప్ప,సోమలింగం,గోర్లపల్లి రాజు,రెడ్డెమోని శేఖర్,బుగ్గమల్లేష్,ఎస్.బి యాదయ్య,ఆయా గ్రామాల నుండి వచ్చిన భక్తులు తదితరులున్నారు.



శివ పార్వతుల కళ్యాణానికి పుస్తేమెట్టెలు తెస్తున్న చెరుకు భారతి-సరోత్తం రెడ్డి దంపతులు.

## మానవత్వం చాటుకున్న వీర్లపల్లి శంకర్

### - పూరి గుడిసెలో ఉంటున్న సుగుణమ్మకు ఇల్లు నిర్మాణానానికి సహాయం చేస్తానని హామీ



పూరిగుడిసెలో ఉంటున్న సుగుణమ్మకు భరోసా ఇస్తున్న వీర్లపల్లి శంకర్.

**షాద్‌నగర్, ఫిబ్రవరి 21, (ప్రభాతవార్త) :** హత్ సే హత్ జోడో యాత్రలో భాగంగా టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఫరూఖ్‌నగర్ మండలం భీమారం, కంసాన్‌పల్లి గ్రామాల్లో మంగళవారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహిస్తు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజలకు వివరించారు. కంసాన్‌పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తుండగా ఓ చోట పూరి గుడిసెలో తన ఇద్దరు కుమారులతో నివాసం ఉంటున్న వడ్డె సుగుణమ్మ వీర్లపల్లి శంకర్‌కు తన గోడును వినిపించింది. అది విన్న వీర్లపల్లి శంకర్ మానవత్వాన్ని చాటుకున్నారు. సుగుణమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి తన వంతు సహాయంగా ఇటుకలు, సిమెంట్, రేకులు ఇప్పిస్తానని ఆ మహిళకు హామీ ఇచ్చారు. ఆ మహిళల ఆనందం వ్యక్తం చేస్తున్న వీర్లపల్లి శంకర్‌కు ధన్యవాదాలు తెలిపింది. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... అధికారం ఉన్న లేకపోయిన ప్రజల కోసమే పనిచేస్తానని, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతానని ఆయన పేర్కొన్నారు. బీద ప్రజలకు ఎప్పుడు ఏ కష్టం ఉన్న నేను ఉన్నానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. దీంతో గ్రామంలోని నాయకులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. మానవత్వం చాటుకోవడంలో వీర్లపల్లికి సహిలేరని పలువురు కాంగ్రెస్ నాయకులు జేజేలు పలికారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు బాలరాజ్‌గౌడ్, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు ఆశన్నగౌడ్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, కిసాన్ కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లింగారెడ్డి గూడ అశోక్, కంసాన్‌పల్లి యూత్ కాంగ్రెస్ నాయకుడు మునవార్, బాల్‌రాజ్, మహిళ నాయకురాలు నాగలక్ష్మీ, నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, మహిళ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల సంరక్షణ బాధ్యత మనందరిది

### జిల్లా ఎస్పీ కోటిరెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ఆడపిల్లల సంరక్షణ మనందరి భాధ్యత జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి పేర్కొన్నారు.మంగళవారం జిల్లా భరోసా కేంద్రం వారు పోక్సో బాధితురాలికి స్వయం ఉపాధి కొరకు బాధితుల సహాయ నిధి నుండి కుట్టు మిషన్‌ను మంజూరు చేసి జిల్లా ఎస్పీ కోటిరెడ్డి చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...బాధితులకు ఎల్లవేళలా పోలీస్ డిపార్ట్‌మెంట్ మరియు భరోసా కేంద్రం అండగా,రక్షణగా ఉంటాయని ఆడపిల్లల సంరక్షణ మనందరి బాధ్యత అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో డబల్యూ ,ఎస్ఐ సుస్మిత,భరోసా సభ్యులు పవిత్ర స్వప్న,హిప్సిలా తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ వ్యవసాయ అధికారిగా నసీరుద్దీన్‌కు అవార్డు రావడం అభినందనీయం

### ...ఎంపిపి అనురాధరమేష్



ఏఓ నసీరుద్దిన్‌ను సన్మానిస్తున్న యంపిపి

**పెద్దేముల్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారిగా పనిచేస్తున్న నసీరుద్దిన్‌కు జిల్లా ఉత్తమ వ్యవసాయ అధికారిగా అవార్డు రావడం అభినందనీయమని యంపిపి టి.అనురాధరమేష్ అన్నారు. జిల్లా ఉత్తమ మండల వ్యవసాయ అధికారిగా ఎంపికైన నసీరుద్దిన్‌కు మంగళవారం పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యంపిపి టి.అనురాధరమేష్ మాట్లాడుతూ ఎల్లప్పుడు రైతులకు అందుబాటులో ఉండి వారికి తగు సూచనలు, పంటల దిగుబడి, సస్యరక్షణ చర్యలు చేపట్టడంలో నసీరుద్దిన్ సఫలికృతం అయ్యారని అందుకు ఆయనకు అవార్డు రావడం జరిగిందని అన్నారు. జిల్లాలోని 18 మండలాలలో పెద్దేముల్ మండల వ్యవసాయ అధికారి నసీరుద్దిన్‌కు జిల్లా ఉత్తమ వ్యవసాయ అధికారిగా అవార్డు రావడం సంతోషదాయకమని అన్నారు. మునుముందు నసీరుద్దిన్ రైతులకు మరిన్ని సేవలు అందిస్తు ఉన్నత పదవులను పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ లక్ష్మప్ప, ఆర్ఐ రాజిరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, రెగొండి సర్పంచ్ హైదర్, సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్‌రెడ్డి, రుక్మాపూర్ మాజీ సర్పంచ్ టి,రమేష్, ఏఈఓ వినయ్, మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## దాడి ఘటనలో 6గురిపై కేసు నమోదు

**తాండూరు, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త :**
జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్ ఇంటిపై దాడి ఘటనలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 6మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని తాండూరు పట్టణ సీఐ రాజేందర్‌రెడ్డి వెల్లడించారు. సోమవారం రాత్రి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ ఇంటిపై జరిగిన దాడి ఘటనలో ఎమ్మెల్యే పైలట్ రోహిత్‌రెడ్డి అనుచరులైన బీఆర్ఎస్ నాయకులు అనిల్‌బాండ్, జావేద్, అక్బర్, అబ్రార్, అంతారం రాజులను అదుపులోకి తీసుకోవడం జరిగిందని వివరించారు. చట్ట ప్రకారం వీరిని కోర్టులో హాజరు పరచడం జరుగుతుందని సీఐ తెలిపారు.

## పరమేశ్వర దేవాలయంకు నూతన సిసి రోడ్డు



.సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న నాయకులు.

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త ః**
ఎన్ఆర్‌జిఎస్ నిధుల ద్వార మంజూరైన సీసీ రోడ్డు పనులకు నాగిరెడ్డిపల్లి గ్రామంలోని పరమేశ్వర దేవాలయం ప్రధానద్వారం నుండి 101 మీటర్లు 16 పిట్ల వెడల్పుతో 5లక్షల రూపాయలతోనూతన సీసీ రోడ్డు పనులను ఎంపిటీసి తిరుపతయ్య,సర్పంచ్ హన్మంతు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ బాలరాజ్,రైతుబంధు గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, రాంచంద్రయ్య,హన్మంతు,నరేందర్,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## బాలిక హత్యచారం సంఘటనలో నిర్లక్ష్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**బొంరాస్‌పేట్,ఫిబ్రవరి21,ప్రభాతవార్త ః**
వికారాబాద్ జిల్లా యాలాల మండలంలో మైనర్ బాలికపై హత్యచారం ఘటనలో నిర్లక్ష్యం వహించిన అగ్గనూర్ ప్రధానోపాధ్యాయుడు వెంకటస్వామీ,క్లాస్ టీచర్ కృష్ణకుమార్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని ఎల్‌ఎచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సూర్యనాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ నెల 14వ తేదిన యాలాల మండలం పేర్కంపల్లి తాండకు చెందిన మైనర్ బాలికపై అత్యచార ఘటనలో 89 మంది విద్యార్థులను విహరయాత్రకు తీసుకువెళ్లడం జరిగిందని తిరుగు ప్రయాణంలో ఆలస్యం కావడంతో అర్ధరాత్రి సమయంలో ఎచ్ఎం తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వకుండా గుర్తుతెలియని వ్యక్తి కారులో బాలికతోపాటుగా నాలుగురు బాలికలను పంపించడం జరిగిందన్నారు.కానీ అందరిని తమ గ్రామాల వద్ద వదిలిన రఘుపతి చివరగా ఉన్న ఒక బాలికపై అత్యచారం చేయడం జరిగిందన్నారు.ఈ విషయం పట్ల నిర్లక్ష్యంగా ఉన్న ఎచ్ఎం,ఉపాధ్యాయులను వెంటనే సస్పెండ్ చేయాలని అయన డిమాండ్ చేశారు.

## ఎమ్మెల్యే సాయన్న మృతిపై కులవివక్ష చూపడం సరైంది కాదు..

### -బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు క్రాంతికుమార్

**వికారాబాద్, ఫిబ్రవరి 21, ప్రభాతవార్త:** రెండురోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి.సాయన్న అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో చేయకపోవడంపై అధికార బీఆర్ఎస్ పార్టీ కుల వివక్షను చూపిందని, ఈ విషయంపై బహుజన సమాజ్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని బీఎస్పీ జిల్లా అధ్యక్షులు క్రాంతికుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. స్వర్గీయ ఎమ్మెల్యే సాయన్న పేద బహుజన వర్గాలకు చెందిన వ్యక్తి అయినందునే కులవివక్షతో అవమానించారని దుయ్యబట్టారు. గతంలో దుబ్బాక నియోజకవర్గం ఎమ్మెల్యే రామలింగారెడ్డి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే నోముల నరసింహయ్య, సినీ ప్రముఖులు మృతిచెందినప్పుడు అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిపారని గుర్తు చేశారు. 5 సార్లు ఎమ్మెల్యేగా గెలిచి తెలుగు రాష్ట్ర ప్రజలకు సేవలందించిన సాయన్న మరణిస్తే అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరుపకపోవడం అధికార పార్టీ విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆవేదన వెలిబుచ్చారు. ఇలాంటి అసమానతలు, కులవివక్ష చూపడాన్ని నిరసిస్తూ బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో మహనీయుల విగ్రహాల ముందు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రభుత్వానికి సూచించారు.